

## కాళేశ్వరం వద్ద గోదావరి ఉధృత రూపం

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం వద్ద శుక్రవారం గోదావరి ఉధృత రూపం దాల్చి ప్రవహిస్తోంది. ఎగువలోని మహారాష్ట్ర ప్రాంతాల్లో గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాణహిత వరద తాకిడి పెరిగి గోదావరి ఉధృత రూపం దాల్చి నిండుకుండలా మారింది.త్రివేణి సంగమ పుష్కర్ ఘాట్ తీరం వద్ద వరద ప్రవాహం స్నాన ఘట్టాలను ముంచెత్తి పరుగులు పెడుతోంది. పుష్కర ఘాట్ తీరం వద్ద బుధవారం ఉదయం వరకు గోదావరి నీటిమట్టం 6.390 మీటర్లకు చేరుకొని 1,11,630 క్యూసెక్కుల వరద నీటితో ప్రవహించగా సాయంత్రానికల్లా వరద ఉధృతి భారీగా పెరిగి 2,41,530 క్యూసెక్కుల నీరు దిగువకు ప్రవహిస్తోంది.


# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 10 జులై, 2025 | పేజీలు : 08


# సమ్మె సక్సెస్

**నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి**

**వామపక్ష నేతల డిమాండ్**




**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, రాజ్యాంగ పరిరక్షణ కార్మిక హక్కుల పరిరక్షణకై జరుగుతున్న పోరాటంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, సిపిఐ ఎంఎల్ ప్రజాపందా జిల్లా కార్యదర్శులు బి. విజయసారథి, సాదుల శ్రీనివాస్, గౌని ఐలయ్య, పాయం చిన్న చంద్రన్న, సనప పొమ్మయ్య పిలుపునిచ్చారు. బుధవారం దేశవ్యాప్త సార్వత్రికసమ్మెలో భాగంగా కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ నుండి ప్రారంభమైన ర్యాలీని ఉద్దేశించి వారు మాట్లాడారు. ఈ సభకు కార్మిక సంఘాల నాయకులు ఆకుల రాజు, రేషపల్లి నవీన్, పర్వత కోటేష్, కొత్తపల్లి రవి, ఎస్‌కె మదర్ అధ్యక్షతన వహించారు. ఈ సభలో వక్తలు మాట్లాడుతూ కార్మిక వర్గం ఎన్నో ఉద్యమాలు, త్యాగాలతో సాధించుకున్న 29కార్మిక హక్కులు కాలరాయబడుతున్నాయని, ఈ 4లేబర్ కోడ్‌ల వెనుక కార్మికుల జీతాలు తగ్గింపు, పని భద్రత లేకపోవడం, పర్మినెంట్‌ను రద్దు చేసి కాంట్రాక్టు వ్యవస్థ. సంఘాల ఏర్పాటు నిషేధం, సమ్మెలకు అనుమతి నిరాకరణ వంటి కార్మికుల పొట్టలు కొట్టే నిర్ణయాలు ఉన్నాయని అన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ లాంటి ఉద్యోగ భద్రత పర్మినెంట్ వ్యవస్థలు లేకుండా మోడీ ప్రభుత్వం చేస్తోందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రల్లో ఎనిమిది గంటల పని విధానాన్ని 12గంటలకు పెంచి కార్మికుల శ్రమను దోచి అదాని, అంబానీ వంటి కార్పోరేట్ దిగ్గజాలకు కట్టబెడుతున్నారని వారు విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూడా నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయడం కోసం 282జిఓను తీసుకువచ్చి 10గంటల పని విధానాన్ని రుద్దే ప్రయత్నాలను కార్మిక వర్గం గట్టిగా తిప్పి కొట్టాలని వారు పిలుపునిచ్చారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మానుకోట జిల్లాలో కార్మిక వర్గం ఐక్యంగా సమ్మె జయప్రదానికి సహకరించారని, రాబోయే కాలంలో ఈ పోరాటాలు మరింత ఉధృతం చేయాలని ఏఐటియుసి, సిఐటియు, ఐఎఫ్ఎస్సీ, టియుఐసి, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శులు బి.అజయ్, కుంట ఉపేందర్, బిల్లకంటి సూర్యం, హలావత్ లింగన్న, కుమ్మరికుంట్ల నాగన్న కోరారు. ఈ ర్యాలీలో అంగన్‌వాడీ, ఆశ, మున్సిపల్, భవన నిర్మాణ,గ్రామ పంచాయతీ, హమాలీ, ట్రాన్స్‌పోర్ట్, వీధి వ్యాపారులు, ఎస్ఐసి, బ్యాంకింగ్, రిటైర్డ్ పెన్షనర్స్ తదితరులు పెద్ద ఎత్తునపాల్గొన్నారు. కార్మిక రైతు సామాజిక సంఘాల నాయకులు పెరుగు కుమార మంద శంకర్, వెలుగు శ్రావణ్, చింతకుంట్ల వెంకన్న, దారా స్నేహ బిందు, కాంపల్లి శ్రీనివాస్, గునిగంటి రాజన్న, దుడ్డెల రాంమూర్తి, మైసా శ్రీనివాస్, సులోచన, గుజ్జు దేవేందర్, ఆవుల కట్టయ్య, పాపారావు, తుపాకుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మరిపెడలో...

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య పిలుపునిచ్చారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో బాగంగా బుధవారం మరిపెడ మండల కేంద్రంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మెలో పాల్గొన్నారు. సిఐటియు, ఏఐటియుసి ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వ దావఖాన నుండి ప్రారంభమైన ప్రదర్శన కార్గిల్ సెంటర్, రాజీవ్‌గాంధీ సెంటర్, శాంతి థియేటర్ గుండా బస్టాండ్ వద్దకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నేతలు, దుండి వీరన్న, మారగాని బాలకృష్ణ, బాణాల రాజన్న, మాట్లాడారు. సిఐటియు జిల్లా నాయకులు దుండి వీరన్న, అంగన్‌వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

### సిద్దిపేట జిల్లాలో

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గ ద్రోహి అని కార్మిక సంఘాల నేతలు ఏఐటియుసి జిల్లాకార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్, సిఐటియు

తరువాయి 2లో



## ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం 50 శాతం రాయితీ

**జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

**ప్రజాఫక్షం /సంగారెడ్డి ప్రతినిధి :** ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం 50 శాతం రాయతీ ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. పంట మార్పిడి ప్రోత్సహిస్తూ మూడు రెట్లు అధిక దిగుబడి కలిగించే బహువార్షిక వాణిజ్య పంట అయిన ఆయల్ పామ్ సాగుకు రాష్ట్రప్రభుత్వం 90 శాతం రాయితీ కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. బుదవారం సంగారెడ్డి జిల్లా జహిరాబాద్ మండలం గోవిందపురం గ్రామంలోని రైతు నాగిశెట్టి రాథోడ్ పొలంలో జిల్లా ఉద్యాన శాఖ ,పట్టు పరిశ్రమ శాఖ ఆద్వర్యంలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య హాజరై మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం 90 శాతం రాయితితో మొక్కలు డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందస్తోందని తెలిపారు. అంతేగాక మొదటి నాలుగు సంవత్సరాల పాటు అంతర పంటల సాగుకుగాను ప్రభుత్వం ప్రతి ఎకరానికి రూ. 4200ప్రోత్సహకంగా అందిస్తోందని తెలిపారు. రైతులకు ఆర్థిక తరువాయి 2లో

## కళాశాలలో త్వరితంగా మౌలిక వసతుల కల్పించాలి: సత్య శారద



**ప్రజాపక్షం / గీసుకొండ:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం గీసుకొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి కళాశాలలో విద్యార్థుల సౌకర్యార్థం కావలసిన మౌలిక సదుపాయాలు, చేపట్టుటకు ప్రతిపాదించిన మరమత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా మంచి వాతావరణంలో విద్య బోధించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల మరమ్మతులకు

తరువాయి 2లో

## 5381.87 కోట్లతో జనగామ వార్షిక రుణ ప్రణాళిక

**ప్రధాన్యతా రంగాలకు రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లకు కలెక్టర్ ఆదేశం**



**ప్రజాపక్షం /జనగామ ప్రతినిధి:** ప్రాధాన్యతా రంగాలకు అధిక ప్రాముఖ్యత ఇవ్వాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ బ్యాంకర్లను ఆదేశించారు. 2025–26 సంవత్సరానికి గాను 5381.87 కోట్లరు జిల్లా వార్షిక రుణ ప్రణాళికను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో బ్యాంక్ మేనేజర్లు, వివిధ బ్యాంక్ కంట్రోలర్స్‌తో రుణాల వివరాలు, బ్యాంక్ లింకేజీ ప్రభుత్వ పథకాలపై డిసిసి డిఎల్ఆర్‌సి సమావేశం నిర్వయించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025–26 సంవత్సరానికి గాను 5381.87 కోట్లతో వార్షిక ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా మహిళా స్వయం సహాయ సంఘాలకు రుణాలు అధిక మొత్తంలో అందించాలని బ్యాంకర్లను ఆదేశించారు. మత్స్యకారుల సహకార సంఘాలకు రుణాలు పెంచాలని, పశు పెంపకం, చేనేత రంగానికి రుణాలివ్వాలన్నారు. పిఎం కూసుమ్, ఇందిరా మహిళాశక్తి సంఘాలకు బ్యాంక్‌లు సహకరించి రుణాలు తరువాయి 2లో

# ఘనంగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు

## మల్లికాంబలో కేక్ కట్ చేసి అన్నదానం, పండ్ల పంపిణీ

**ప్రజాపక్షం/హనుమకొండ :** రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క జన్మదిన వేడుకలను బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క ఉద్యమ సహచరులు కంకణాల విజయ, సంతోష్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, ఐజేయు నాయకులు దాసరి కృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు వల్లాల వెంకటరమణ హాజరైనారు. ఈ సందర్భంగా కేంద్రంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశా రు. అనంతరం విద్యార్థులకు అన్నదానం, చేసి పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతక్క ఉద్యమ ప్రస్థానం, రాజకీయ ప్రస్థానం, ప్రజాసేవ, కరోనా కాలంలో ఏజెన్సీ ప్రజలను ఆదుకున్న తీరును తదితర అంశాలను వివరించారు.ఉద్యమంలో నాడు అడవిలో ఆయుధం పట్టుకొని ముందుండి నడిచి పేదల కోసం భూస్వాములుపై పోరాడిన సీతక్క ప్రస్తుతం రాజ్యాంగబద్ధంగా పదవులు పొంది ప్రజల మద్దతుతో మంత్రిగా ఎదిగి ప్రజాసేవకు అంకితమయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీ యూడబ్ల్యూజే



ఐజేయు హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఊటుకూరు సాయిరాం, విజయ, సంతోష్ కుటుంబ సభ్యు లు సిహెచ్ కృష్ణ, సృజన, కే.శ్రీజిత, చిన్నారి తక్ష్వీ, మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వాహకురాలు రామలీల తదితరులు పాల్గొన్నారు.

### నర్సంపేట పట్టణంలో



నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జనగాం లక్ష్మణ్ ఆధ్వర్యంలో మంత్రి ధనసరి సీతక్క జన్మదిన వేడుకలు పురస్కరించుకోని కేక్‌ను చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసం కుమారస్వామి, ఈసం మధుసూదన్, మెరుగు శ్రీనివాస్, లక్ష్మీ నారాయణ, చుంచా లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### వెంకటాపూర్....

రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క పుట్టిన రోజు వేడుకలు బుధవారం ములుగు జి ల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెంది న సీనియర్ జర్నలిస్ట్ బేతి సతీష్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపల్లి గ్రామస్తులు ములుగు క్యాంప్ కార్యాలయం లో మంత్రి సీతక్క ను మర్యాదపూర్వకంగా కలసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయటం తో పాటు బహుమతిని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎల్లారెడ్డిపల్లి గ్రామస్తులు బోయిని సుధాకర్, కొంపెల్లి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సమ్మెకు జర్నలిస్టుల సంఘీభావం



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు బుధవారం దేశవ్యాప్తంగా జరిగిన కార్మిక సమ్మెకు ఆత్మకూరు జర్నలిస్టులు మద్దతు తెలుపుతూ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపుల చట్టాలతో పాటు 44 చట్టాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కార్మిక సంఘాలు చేస్తున్న ఆందోళనకు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపు చట్టాల పునరుద్ధరణతో జర్నలిస్టు వృత్తి ప్రమాణాలను కాపాడుకునేందుకు అందరూ ఐక్యంగా ఉండాలని కోరారు. సంఘీ భావ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ముదిగిరి ఓదేలు (ప్రజాపక్షం), పోలు రాజేష్ (సాక్షి), సయ్యద్ వలి (నవతెలంగాణ), కందకట్ల రాము (మన ప్రగతి),పెరుమాండ్ల శ్రీనివాస్ (సూర్య), అర్షం మధుకర్ (కదిలించే వార్త) బొడ్డు రాజేందర్ (వాస్తవం) తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కక్కెర్ల శివకుమార్‌కు డాక్టరేట్



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్‌డబ్ల్యూ)లో కంప్యూటర్ సై న్స్, ఇంజనీరింగ్ ఎ ఐఎంఎల్ విభాగంలో (ఆర్టిఫిషియ ల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ సిఎస్ఎం) అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న కక్కెర్ల శివకుమార్ హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పీహెచ్‌డీ డిగ్రీని పొందారని కిట్స్ ప్రిన్సిపాల్ కె. అశోక్ రెడ్డి ప్రకటించారు.ఈ ఆయన సందర్భంగా మాట్లాడుతూ కె. శివకుమార్ తన పిహెచ్‌డి థీసిస్‌ను " ఫండస్ ఇమేజ్ సెగ్మెంటేషన్ అండ్ క్లాసిఫికేషన్ ఫర్ డయాగ్నోసిస్ అఫ్ డయాబెటిక్ రెటినోపతి యూజింగ్ డీప్ న్యూరల్ నెట్‌వర్క్స్" అనే అత్యాధునిక సాంకేతిక అంశం పై సమర్పించారని చెప్పారు. హైదరాబాద్‌లోని ఎంవిఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలోని సిఎస్ఇ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ బి. సంధ్య పర్యవేక్షణలో ఆయన తన పరిశోధనని విజయ వంతంగా పూర్తి చేశారు అని తెలిపారు.కె. శివకుమార్ రెటీనా ఫండస్ చిత్రాలను ఉపయోగించి డయాబెటిక్ రెటినోపతి (డిఆర్) యొక్క విభజన, వర్గీకరణ కోసం స మగ్రమైన లోతైన అభ్యాస చట్రాన్ని అభివృద్ధి చేశారని, అతని పరిశోధన డిఆర్ ప్రభావిత ప్రాంతాలను ఖచ్చితం గా గుర్తించడం, వర్గీకరించడం, పరిమాణం, ఆకారం, రూపంలో డిసీజ్ వైవిధ్యానికి సంబంధించిన సవాళ్లను పరిష్కరించడంపై దృష్టి పెడుతుందన్నారు. శివకుమార్ ప్రసిద్ధ జాతీయ అంతర్జాతీయ పత్రికలలో మూడు సాంకేతిక పరిశోధన పత్రాలను కూడా ప్రచురించారు అని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ రాజ్య సభ ఎంపి, కి ట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీ కాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి గారు, హుస్నాబాద్ ఫార్మర్ ఎమ్మెల్యే, కిట్స్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కు మార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి, ప్రస్తుత పరిశోధన రంగంలో మరింత అన్వయించ దగిన సమాజాని కి అవసరమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డీప్ లెర్నింగ్ పరిశోధనలు చేసినందుకు కె. శివకుమార్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో కిట్స్ వరంగల్, రిజిస్ట్రార్, ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, డీన్ అకడమిక్ అఫైర్స్, ప్రొఫెసర్, కె వేణు మాధవ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్, పి. రమేష్ రెడ్డి, ప్రొఫెసర్,సిఎస్ఎం విభాగాధిపతి, సూర నర్సింహా రెడ్డి, డీన్లు, వివిధ విభాగాల విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, పి. ఆర్.ఓ. డాక్టర్ డి. ప్రభాకరా చారి, ఉస్మానియా యూనివర్సిటీ ద్వారా పిహెచ్‌డినీ పొందడం పట్ల శివ కుమార్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## సమ్మె సక్సెస్

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి,బిఆర్‌టియు రాష్ట్రకార్యదర్శి మంచే నర్సింలు, హెచ్ఎంఎస్ రాష్ట్రకార్యదర్శి సుదర్శన్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో బుధవారం చర్చి గ్రౌండ్ నుండి విక్టరీ టాకీస్ మీదుగా పాత బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లాకార్యదర్శి మల్లారెడ్డి, టిపిఎఫ్ నేత సత్తయ్య, సమ్మెకు మద్దతు పలికారు. కార్మిక ప్రదర్శనలో సిఐటియు జిల్లా నేత రవికుమార్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు

### నెక్కొండ మండల కేంద్రంలో

నెక్కొండ మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ నుండి హైస్కూల్ సెంటర్ వరకు కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం ఏఐటీయూసీ సిఐటిసి పలు కార్మిక సంఘాలు ర్యాలీ ద్వారా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధా న కార్యదర్శి. చాగంటి వెంకటయ్య , ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కందిక చెన్నకేశవులు, వ్యవసాయ కార్మి క సంఘం జిల్లా అధ్యక్షులు నమిండ్ల స్వామి, మనబోతుల మల్లయ్య ,బొడ్డుపల్లి వెంకన్న, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో రెయిన్బో పెయింటర్స్ యూ నియన్ మండల అధ్యక్షులు ఈదునూరి అనిల్, కార్యదర్శి యాకయ్య, మంద అజయ్ ,కందిక అశోక్, సురేష్, గాజుల వెంకటయ్య, ఎండి సాహెబ్, పంచాయతీ ఉద్యోగులు చెలకలపల్లి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



సిద్దిపేటలో



నెక్కొండ మండల కేంద్రంలో

## 50 శాతం రాయితీ

(మొదటి పేజీ తరువాయి)

భరోసా కల్పించడంతో పాటు మొక్కలు పెరిగే కాలంలో ఖర్చులను తక్కువ చేస్తుందన్నారు ఈ సంవత్సరం సంగారెడ్డి జిల్లాలో ఆయిల్ పామ్ విస్తరణకు 3750 ఎకరాల లక్ష్యం ప్రభుత్వం నిర్దేశించిందని ఇప్పటికి జూన్ నెలలో 200 ఎకరాల్లో మొక్కల నాటుదల పూర్తి అయిందని జిల్లా అదికారులు తెలిపారు. ఆయిల్‌ఫామ్ సాగకు తగిన వాతావరణం రైతులకు పంట మార్పిడికి స్పందించి ఆయిల్ ఫామ్ పంటను స్వీకరిస్తే దీర్ఘకాలికంగాస్థిరమైన ఆదాయాన్ని అందుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన ,పట్టు పరిశ్రమ అధికారి పి సోమేశ్వరరావు ఆర్డీఓ రామిరెడ్డి, ఉద్యాన అధికారి పండరి తహసీల్దార్ దశరథ్, గోద్రెజ్ ఆగ్రోవేట్ సంసథ ప్రతినిదులు కొండలరావు, వెంకటేశ్వర్లు డ్రిప్ కంపెనీల ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలి



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబి జెండా ఎగురవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని బీఆర్ఎస్ హసన్‌పర్తి మండలాధ్యక్షుడు డాక్టర్ బండి రజనీకుమార్ అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు మండలంలోని జయగిరి, పెంబర్తి, గంటూర్‌పల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ కుటుంబ సభ్యులతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబి జెండా ఎగురవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని, పార్టీకి విధేయుడిగా పార్టీ కష్ట కాలంలో పనిచేసిన నాయకులను ఎంపీటీసీలు, సర్పంచులుగా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌ఛార్జి కందుకూరి చంద్రమోహన్, ఇన్‌ఛార్జులు ఎల్లావుల కుమార్ యాదవ్, విక్టరీబాబు, చింతల లక్ష్మ ణ్ యాదవ్, పెసరు శరత్‌రెడ్డి, బొమ్మగాని వెంకటేశ్‌గౌడ్, బట్టు రాకేష్ యాదవ్, మేకల భగవాన్‌రెడ్డిలు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

## కార్మికుల హక్కులు కాలారాస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు



**ప్రజాపక్షం/కమలాపూర్ :** అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తెచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందని ఎఐటియుసి జిల్లా నాయకులు జక్కు రాజు గౌడ్, కార్మికులు ఆరోపించారు. కమలాపూర్ హెచ్‌పిసిఎల్ గ్యాస్ ప్లాంట్ ఎదురుగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అన్ని యూనియన్లు ఏకమై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా హెచ్‌పిసిఎల్ ప్లాంట్ ఎదుట కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే ప్రభుత్వం ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులు సాధించేత వరకు పోరాటం నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నకీర్త ఓదెలు, యూనియన్ నాయకులు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వసతుల కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

రూ.1.36 కోట్ల నిధులు మంజూరు కాగా, అందులో గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 8.2 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు, ఆయా పనులను చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ కళాశాలలో విద్యార్థులకు గణితం సైన్స్, తెలుగు సబ్జెక్టులపై ప్రశ్నలు అడిగారు. విద్యార్థులను చదువులో రాణించటానికి ప్రోత్సహిస్తూ పలు సూచనలు చేశారు. ఏమైనా సమస్యలు ఉన్నాయని విద్యార్థులకు ఈ సందర్భంగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్, సుమన్, టిజీ ఈడబ్ల్యూఐడిసి అసిస్టెంట్ ఇంజనీర్ మురళీకృష్ణ, తహసిల్దార్ రియాజోద్దీన్, ప్రిన్సిపల్ శోభా దేవి తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్షిక రుణ ప్రణాళిక

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వాలని ఆదేవించారు. జిల్లా వార్షిక రుణ ప్రణాళిక 202425లో 4558.67 కోట్లు లక్ష్యంగా కాగా 3860.44య కోట్ల రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో వ్యవసాయ రంగానికి 3477.70 కోట్లు కాగా 2658.67 కోట్లు రుణాలు, 1840.07 కోట్లలో 1538.75 కోట్లు ఇచ్చామన్నారు. మహిళా సంఘాలకు 476.47 కోట్ల లక్ష్యంగా కాగా లక్ష్యానికి మించి 528.87 కోట్లు కేటాయించామని, పంట రుణాలకు 2482.11 కోట్లు, మొత్తం వ్యవసాయ రుణాలు 3811.67 కోట్లు, ప్రాధాన్యత రంగానికి 4535.72 కోట్ల రూపాయలు అప్రధాన్యత రంగానికి 846.15 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. 202526లక్ష్యాలను సాధించాలని బ్యాంకర్లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ వసంత, ఎల్‌డిఎం మూర్తి ఆర్‌బిఐ ఏజిఎం చేతన్, నాబార్డు ఏజిఎం డిపిఓ రామారావు, వివిధ బ్యాంక్‌ల అధికారులు పాల్గొన్నారు.

## దేవాలయాలను పరిశీలించిన డిడిఎస్ త్రిసభ్య కమిటీ సభ్యులు



**ప్రజాపక్షం/పాలకుర్తి:** ధూప దీప నైవేద్యం పథకాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం ఏర్పాటుచేసిన త్రిసభ్య కమిటీ సభ్యులు బుధవారం మండలంలోని వల్మిడి, మంచుప్పుల, ఎల్లరాయిని తొర్రూరులో ఆలయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని 45 దేవాలయాలు ధూప దీప నైవేద్య పథకం కోసం దరఖాస్తు చేసుకున్న ఆలయాలను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దేవగిరి అనిల్‌కుమార్, మనోహర్ పాల్గొన్నారు.

## క్షుద్ర పూజల కలకలం

**ప్రజాపక్షం/రాయపర్తి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో గుర్తు తెలియని వ్యక్తులు చేసిన క్షుద్ర పూజలు కలకలం రేపాయి. మండలంలోని కాట్రపల్లి గ్రామంలో గొల్లవాని కుంట సమీపంలో గ్రామానికి చెందిన రైతు బెల్లి ఎల్లయ్య పశువుల కొట్టంలో గుర్తు తెలియని వ్యక్తులు పిండిబొమ్మను చేసి పసుపు, కుంకుమ, నిమ్మకాయలతో క్షుద్రపూజలు చేసిన ఆనవాళ్లను రైతు ఎల్లయ్య గుర్తించారు. దీంతో గ్రామస్తులు, రైతులు భయాందోళనలకు గురవుతున్నారు. రైతులు అటుగా వెళ్లాలంటే భయపడుతున్నారు.

## నేరాల నియంత్రణపై దృష్టి



**ప్రజాపక్షం/రాయపర్తి:** నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో వర్ధన్నపేట డివిజన్ పరిధిలోని ఎస్ఐలతో క్రైమ్ మీటింగ్‌ను ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా ఏసీపీ నర్సయ్య మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలన్నారు. గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నిరంతరం నిఘా పెట్టాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చూడాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట సీఐ శ్రీనివాసరావు, పాలకుర్తి సీఐ జానకిరామ్‌రెడ్డి, ఎస్ఐలు రాజేందర్, చందర్, రాంచరణ్, పవన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో నిలిచిన బొగ్గు ఉత్పత్తి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** కార్మికుల సమ్మెతో భూపాలపల్లి డివిజన్లను కాకతీయ బొగ్గు గనుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచి పోయింది. భూపాలపల్లి ఏరియాలో సుమారు ఆరు వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి కి అంతరాయం వాటిల్లగా సింగరేణి సంస్థ కు సుమారు రూ.3 కోట్ల మేర నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నారు. కాగా కార్మిక సంఘాల ఐఎన్టీ యూసీ, ఏఐటీయూసీ, టీబీజీకేఎస్ తదితర కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను రద్దు చేయాలంటూ ఆయా గనుల వద్ద నల్ల బాడ్జీలతో నిరసన తెలిపారు. 90 శాతం కార్మికులు విధులకు హాజరు కాకపోవడంతో కార్మికులు సుమారు రూ.1కోటి 60లక్షల జీతాలు నష్టపోయినట్లు అధికా రులు అంచనా వేశారు.

# గ్రామీణ వైద్యులకు అండగా ప్రజా ప్రభుత్వం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** గ్రామాల్లో నిత్యం ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ ప్రాంత వైద్యులకు ఈ ప్రజా ప్రభుత్వం అం డగా ఉంటుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గ్రామీణ ఆర్ఎంపి వైద్యుల పైన జరుగుతున్న డిఎం అండ్ హెచ్ఓ, తెలంగాణ మెడికల్ కౌన్సిల్, తెలంగాణ మెడికల్ అసోసియేషన్ సంయుక్తంగా ప్రథమ చికిత్స కేంద్రాల పైన దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నటువంటి విషయాన్ని ఎమ్మె ల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీనిపైన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి అట్టి దాడులను నివారించవలసిందిగా కోరడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆర్ఎంపి పిఎంపిల గ్రామీణ ప్రాంతంలో పేద ప్రజలకు అందుబాటులో ఉండే ఆర్ఎంపి సమస్యల పైన లోతుగా విశ్లేషణ చేసి అన్ని విధాల ప్రభుత్వం మీకు అండదండలుగా ఉన్న ది అని అన్నారు. ఆగిపోయిన శిక్షణ పూర్తి చేసి మీ కు తగు న్యాయం చేస్తామని చెప్పి మాట ఇవ్వడం జ రిగినది. అదే విధంగా కమ్యూనిటీ హాల్ కోసం అతి త్వరలో భూమి పూజ కార్యక్రమం చేసి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పి మాట ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కత్తి సంపత్ గౌడ్, జనరల్ సెక్రెటరీ బాలరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ మిడిదొడ్డ రాజు, జిల్లా చైర్మన్ లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు కిషన్, రఘు,అశోక్ , ఎథిక్స్ కమిటీ చైర్మన్ రమణ, భూపాలపల్లి అర్బన్ అధ్యక్షులు రమేష్ కార్యదర్శి చారి, జిల్లా సీనియర్ నాయకులు చారి, సీనియర్ వైద్యులు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ ఎస్‌పి నరేష్ కుమార్‌కు అతి ఉత్కృష్ట సేవా పథకం



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** గత 34 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో ఉత్తమ సేవలందిస్తున్న భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ అంగోత్ నరేష్ కుమార్‌కు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అందించే అతి ఉత్కృష్ట సేవా పతకానికి ఎంపికయ్యారు. పోలీసు శాఖలో 1991లో ఎస్సైగా ఎంపికయిన నరేష్ కుమార్ అంచలంచెలుగా ఎదిగారు. 2006లో సీఐగా పదోన్నతి పొందారు. 2017లో డీఎస్పీగా ప్రమోషన్ పొంది, మహబూబాబాద్, మామునూర్ ఏసీపీగా విధులు నిర్వర్తించారు. 2023 లో అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొంది, ఖమ్మం పోలీసు కమిషనరేట్‌లో అడిషనల్ డీసీపీగా విధులు నిర్వర్తించారు, తాజాగా భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ గా విధులు నిర్వహిస్తున్నారు. సమర్థవంతమైన ఇన్వెస్టిగేషన్ తో నిందితులకు జీవిత ఖైదు పడే విధంగా కృషి చేయడంతో నరేష్ కుమార్ కు ప్రభుత్వం ఈ పథకానికి ఎంపిక చేసింది. ఇంతకు ముందు నరేష్ కుమార్ కు సేవా పథకం, కఠిన సేవా పథకంతో పాటు, ప్రెసిడెంట్ గ్యాలంటరీ మెడల్ ను అందుకున్నారు. తాజాగా అతి ఉత్కృష్ట సేవా పథకానికి ఎంపికైన అదనపు ఎస్పీ నరేష్ కుమార్ ను జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అభినందించారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం

ఏంఆర్ఓ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ



**ప్రజాపక్షం/మంగపేట :** పెట్టుబడి దారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి అని సిపిఎం మండల సీనియర్ నాయకులు ఎల్ది ముత్యాలు సీఐటీయూ మండల కార్యదర్శి మేడ్ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా మం డల కార్యాలయం వద్దా సభ నిర్వహించి అనంతరం బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం స్కీం వర్కర్ అయిన ఆశాలు, అంగన్వాడిలు, వంట కార్మి కలకు, ఇతర అన్ని వర్గాల కార్మికులకు కనీస వేతనా లు అమలు చేయకుండా ఉండేందుకే నాలుగు లేబర్ కోడ్‌లను ముందుకు తెచ్చింది అని వాటిని వెంటనే రద్దు చేయాలి డిమాండ్ చేశారు. బడా కార్పొరేట్లు పె ట్టుబడుదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలి ఇచ్చే లేబర్ కోడ్లను రద్దు చేయకపోతే కేంద్ర ప్రభుత్వం కు పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ఎనిమిది గంటల పని విధానానికి బదులు 10 గంటల పని విధానాన్ని నిర్ణయం చేస్తూ ఇచ్చిన జి వో నెంబర్ 282 వెంటనే రద్దు చేయాలని అన్నారు. పెరుగుతున్న ధరల కనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు పెంచాలి. సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. అసంఘటిత రంగ కార్మికులకి సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలి. కార్మికులందరికీ సామాజిక భద్రతను ఏర్పాటు చేయాలి. నాలుగు లేబర్ కోడ్స్ అమలవడం వల్ల కార్మికులందరికీ సంఘం పెట్టుకున్న స్వేచ్ఛ ఉండదు. జీతం పెంచమని అడిగే హక్కు ఉండదు. ఉద్యోగ భద్రత ఉండదు. సంఘాలని లేకుండా రద్దు చేస్తారు. స్వేచ్ఛ అనేది ఉండదు. సెలవులు తగ్గుతాయి. ఉపాధి అవకాశాలు తక్కువగా ఉంటాయి. ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ ను ముందుకు తెస్తున్నారు. కావున కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక విధానాలు రాష్ట్ర ప్రభుత్వం కూడా యధావిధిగా అమలు చేయకుండా వ్యతిరేకించాలని అన్నారు. టీపిజిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పూనం నాగేష్ కె.చిరంజీవి ఆషా లు ప్రభవతి నాగమణి వసంత, శోభ అంగన్వాడీ లు పాయం నర్సమ్మ గోపాల పద్మ నీలాంబరి శేషమ్మ తదితర 200 మంది పాల్గొన్నారు.

## లైసెన్స్‌డ్ సర్వేయర్లుగా రాణించాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** లైసెన్స్‌డ్ సర్వేయర్లుగా రాణించినపుడే వృత్తికి గౌరవం లభిస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. బుధవారం మండలంలోని సిజేటీ ఇంజనీరింగ్ కళాశాలలో మే 26వ తేదీ నుండి జులై 26వరకు నిర్వహిస్తున్న లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ శిబిరాన్ని ఏడీ సర్వే అండ్ ల్యాండ్ కార్డ్స్ మన్యంకొండ, జనగామ ఆర్డీవో గోపి రామ్‌లతో కలిసి అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ సందర్శించారు. అనంతరం అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ మాట్లాడుతూ సర్వేయర్లు పూర్తిస్థాయిలో శిక్షణ పొందాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట ఆర్డీవో గోపిరామ్, సర్వే ఏడీ మన్యంకొండ, సర్వేయర్ అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే లేబర్ కోడ్‌లు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్టుబడి దారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గ హక్కుల్ని కాలరాస్తూ కార్మికులను కట్టు బానిసలు చేసే విధానాలను అవలంభిస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్ మండిపడ్డారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా కూడలిలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను పురస్కరించుకుని సిఐటియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ తీసిన అనంతరం అంబేద్కర్ సెంటర్లో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఇంటి వెంకటరెడ్డి అధ్యక్షత వహించగా రమేష్ మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిక్షపతి, రామచంద్రం, శ్రీను, తిరుపతిరెడ్డి, ఎల్లయ్య, నరసింహ, మైసయ్య, వెంకటరెడ్డి, ఉప్పలయ్య, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను కాల రాస్తున్న కేంద్ర ప్రభుత్వం




**ప్రజాపక్షం/నూగూరు వెంకటాపురం :** కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని, కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ములుగు సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు విమర్శించారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం వెంకటాపురం మండల కేంద్రంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి కట్ల రాజు ఆధ్వర్యంలో, ఏఐటీయూసీ దాని అనుబంధ సంఘాలు స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లు గా విభజించి అమలు పరచడానికి ఎత్తుగడలు వేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆయన దుయ్యబట్టారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు, పెన్షన్ 9000 రూపాయలు ఇవ్వాలని, నాలుగు లేబర్ కోడులు రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పోలం కొండయ్య, అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర నాయకులు టీవీకే మీనా కుమారి, ఎస్ పార్వతి, కురసా సమ్మక్క, విజయలక్ష్మి అనిత రాజేశ్వరి చెన్నమ్మ, సంఖ్య ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మండల కార్యదర్శిగా కుడుదుల వెంకటేష్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాలుగో మహాసభలో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. భూపాలపల్లి మండల కార్యదర్శి కుడుదుల వెంకటేష్, సహాయ కార్యదర్శులు తాళ్ల వైకుంఠం, మహమ్మద్ ఖాజా, కార్యవర్గ సభ్యులు గా జిల్లా పెళ్లి సతీష్, సూడిది రజిత, బిలుగు రవి రాజా, కౌన్సిల్ సభ్యులు అత్తిలి బాబు, బోయ రాజయ్య, ఫంగ ఇందిర, బొట్ల రాజయ్య, పుల్ల పవన్ కళ్యాణ్, భూమిక, రాజయ్య లను 12 మందితో ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ ఎంపిక చేసిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ కు నూతనంగా ఎన్నికైన మండల కార్యదర్శి వెంకటేష్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని శాఖ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలు చెల్లించాలని కోరుతూ ఫీల్డ్‌అసిస్టెంట్‌లు ఆదా కలిసి బుధవారం ఎంపీడీవో శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షుడు రవి మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల కార్యదర్శి యాదగిరి, నాగరాజు, రాజయ్య, హేమలత, లక్ష్మి, రవి, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకులు పరామర్శ



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ మండలంలోని నాజీ తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బానోతు కీరు నాయక్ తల్లి పిక్లేమ్మ మృతి చెందడంతో ఆమె భౌతిక కాయాన్ని బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, ఏఎంసి మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్యలు బుధవారం సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి వెంట నాజీ తండా తాజా మాజీ సర్పంచ్ బాల కిషన్, వేపచెట్టు తండా తాజా మాజీ సర్పంచ్ భూక్య పద్మ వెంకన్న, మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రేగ కళ్యాణి



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :** ములుగు మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా రేగ కళ్యాణిని నియమించినట్లు మంత్రి సీతక్క తెలిపారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో రైతులందరూ సంతోషంగా ఉండాలని దేశానికి రైతే వెన్నుముక అని ఆమె అన్నారు. ప్రతి అందుబాటులో ఉంటానని అన్నారు.

# నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీతక్క జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :** నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క జన్మదినాన్ని పురస్కరించుకొని ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో బర్త్ డే వేడుకలు నిర్వహించారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్ఎంఓ సుప్రియ, నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు నక్క రాజు, సభ్యులు మర్రి మధు, మరాఠి అరవింద్, సామల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన కొమ్ము

**ప్రజాపక్షం/నెక్కొండ :** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన రామారావు విజయేందర్ కవితల కూతురు అక్షరను ఆశీర్వదించిన అడ్వకేట్ భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, కార్యక్రమంలో పాల్గొన్న దేవరబోయిన వీరభద్రం రాపాక విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారత సాధించడానికి అడుగులు

## అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి



**ప్రజాపక్షం/ నర్సంపేట:** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత సాధించడానికి అడుగులు వేయడం జరిగిందని వరంగల్ జిలా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమం బుధవారం నర్సంపేట మున్సిపల్ కార్యాలయంలో ఆవరణలోని మెప్మా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ మహిళలోకాన్ని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం కోసం ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని మహిళా లోకం అందరు కూడా వినియోగించుకుని వ్యాపారవేత్తలుగా, ఆర్థికంగా బలపడాలని పిలుపునిచ్చారన్నారు. వ్యవసాయ రంగంలో కూడా సబ్సిడీపై కోళ్ల పెంపకం, పాల డైరీల నిర్వహణ, ఆర్టిసి బస్సులను మహిళా సంఘాలకు అద్దెకివ్వడం, వడ్డి లేని రుణాలను అందించడంలాంటి తదితర అనేక కార్యక్రమాలను ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల నర్సంపేట టీం లీడర్ నెల్లుట్ల సుమన్ ఆధ్వర్యంలో కళాకారులు తాళ్ల సునీల్, పడిదం రాజేందర్, గాదెపాక బాబు కళా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాట భాస్కర్, మెప్మా డిఎంసి రేణుక, ఏడిఎంసి వహీదా, యూనియన్ బ్యాంక్ మేనేజర్ బాలాజీ, డిస్టిక్ ఆర్పో జీవన్, టిఎల్ఎఫ్ అధ్యక్షులు, టీవీఎస్ అధ్యక్షులు, టిఎల్ఎఫ్ ఓబిలు, ఆర్‌పిలు స్రవంతి, సునీత, పద్మ, రమ, అనిత, హేమ, భాగ్య జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు బేంచీల బహుకరణ



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట మండలంలోని గు రిజాల జిల్లా పరిషత్ సెంకడరీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సౌకర్యార్థం అదే గ్రామానికి చెందిన డాక్టర్ కల్వచర్ల వేదాచారి కుటుంబం బేంచీలను పాఠశాలకు బ హుకరించారు. గురజాల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.అర్పిత మాట్లాడుతూ గురజాల గ్రామానికి చెందిన డాక్టర్ కల్వచర్ల వేదాచారి కష్టించి చదువుకొని గొప్ప డాక్టర్‌గా ఎదిగి ప్రజలకు సేవ చేశాడని, తను ఇంటర్మీడియట్ విద్యార్థిగా ఉన్నప్పుడే క్యాన్సర్ బారినపడ్డప్పటికీ, ఆ వ్యాధిని ఎదిరిస్తూ అచంచల విశ్వాసంతో పట్టుదలతో చదువుకొని, తన జీవిత ఆశయమైన వైద్య, వృత్తిని చేపట్టడానికి ఎంసెట్‌లో మంచి ర్యాంకును సాధించి వైద్య విద్యను అభ్యసించాడన్నారు. తదనంతరం క్యాన్సర్ మహమ్మారి తన దేహాన్ని ఛిద్రం చేస్తున్న మొక్కవోని ధైర్యంతో ఎంబీబీఎస్‌ను పూర్తి చేసి ఆదర్శంగా నిలిచాడు. డాక్టర్ వేదాచారి సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ సివిల్ సర్జన్‌గా ఉద్యోగ నియామకం పొంది, ప్రజలకు వైద్య సేవలను అందించి, వైద్య నారాయణుడిగా ప్రజల హృదయాలలో నిలిచిపోయారన్నారు. చివరకు క్యాన్సర్‌పై అవిశ్రాంత పోరాటం చేసిన వేదాచారి అలసిపోయి పరమపదించి, ప్రజలకు తన తల్లిదండ్రులకు సోదరీమణులకు తీవ్ర దుఃఖాన్ని మిగిల్చి తుది శ్వాస విడిచారన్నారు. డాక్టర్ వేదచారి తనను క్యాన్సర్ మహమ్మారి కబలిస్తున్నదని తెలిసిన తన కలను నిజం చేసుకొని వైద్య వృత్తిని చేపట్టి తుది శ్వాస రకు వైద్య సేవలు అందించడం గొప్ప విషయమన్నారు. అనంతరం డాక్టర్ కల్వచర్ల వేదాచారీకి ఘన నివాళులు అర్పించారు. తన కుమారుని జ్ఞాపకార్థం తల్లిదండ్రులు కల్వచర్ల కృష్ణమాచారి విజయ దంపతులు ,సోదరీమణులు రూప సుధీర్ ,సరస్వతి రాజశేఖర్ లు జెడ్పిహెచ్ఎ స్ గురజాల పాఠశాలకు 20 బేంచీలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, సాదత్, చంద్రకళ, నాగరాణి, రాయబోస్, రవికుమార్, రవీందర్, రమేష్, రాజేష్, సిహెచ్ సంతోష్, రమేష్, రాహుల్, విద్యార్థులు పాల్గొన్నారు

# భయం గుప్పిట్లో పెద్ద కోర్పులు వాసులు

## మొన్న 29 గొర్రెలు నేడు 18 గొర్రెలు వేరే కారణాలతో మృతి చెందడంతో



**ప్రజాపక్షం/నెక్కొండ :** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పెద్ద కోరుపొలు గ్రామంలో వారం రోజుల లోపే ఒక రోజు 29 గొర్రెలు రైలు ఢీకొనడంతో ప్రాణాలు కోల్పోయాయి. బుధవారం తెల్లవారుజామున 18 గొర్రెలు కరెంట్ షాక్ తో ప్రాణాలు పోవడంతో అసలు ఏం జరుగుతుందో అర్థం కాని స్థితిలో గ్రామ ప్రజలు అయోమయంలో ఉన్నారు. కాకతాలియంగా అనుకోకుండా జరిగిన ప్రమాదాలు కావచ్చు కానీ కొందరు దీనిని లోతుగా వేరేలా ఆలోచిస్తున్నారు. బుధవారం తెల్లవారుజామున 11 కెవి విద్యుత్ వైర్ తెగి గొర్రెల కొట్టంపై పడంతో అందులో సేద తీరుతున్న నూకల లక్ష్మికి చెందిన 18 గొర్రెలు సూడి గొర్రెలు కడుపులో పిల్లలతో సహా చనిపోయాయి గొర్రెల కొట్టం పూర్తిగా దగ్ధం అయిపోయింది. ఈ సంఘటన బుధవారం తెల్లవారుజామున జరిగినట్టు నివాస గృహాలపై నుండి వెళ్లిన 11 కెవి వైర్ ఇన్సులేటర్ ఫెయిల్ కావడంతో వైరు తెగిపడడంతో ఈ దుర్ఘటన జరిగినట్టు నూకల లక్ష్మి బొరున విలపిస్తూ తన ఆవేదనను తెలియజేశారు. 18 గొర్రెలు మృతితో పాటు మరో 20 గొర్రెలు తీవ్రమైన అస్వస్థత గురైనట్టు ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తన కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని అలాగే ఇండ్లపై వెళ్తున్న 11 కెవి వైర్లు ట్రాన్స్‌ఫార్మర్‌లు శాశ్వతంగా తొలగించాలని లేని యెడల ప్రాణా నష్టం కూడా జరిగే ప్రమాదం పొంచి ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో సైతం ఈ వైర్ల వల్ల చాలా మందికి నష్టం జరిగినట్టు ఆమె తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని గొల్లకిష్టంపల్లిలో ప్ర భుత్వ పాఠశాలను హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలమేరకు మండలవిధ్యాశాఖ అధికారి మొగిలిచెర్ల మంద్రమౌళి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భగా వారు మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాలలోనే అర్హులైన ఉపాధ్యాలచే విధ్యబోధన జరుగుతోంది కాబట్టి నాణ్యమైన విధ్య లభిస్తుందని అన్నారు.కార్యక్రమంలో మం డలకాంప్లెక్స్ హెచ్‌ఎం జ్ఞానేశ్వర్,గ్రామకార్యదర్శి ఉమకేశ్వర్,సిఆర్‌పి శ్రీనివాస్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సాయిరెడ్డిపల్లిలో రైతు వ్యవసాయ క్షేత్రంలో డ్రోన్ ద్వార స్ప్రే



**ప్రజాపక్షం/నెక్కొండ :** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని సాయి రెడ్డి పల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు గ్రామంలోని పెండ్లి మల్లయ్య వ్యవసాయ క్షేత్రంలో ప్రత్తి, మొక్కజొన్న, పంటల పైన నానో యూరియా, నానో డీఏపీ ల స్ప్రే చేయు విధానాన్ని ప్రదర్శన రూపకంగా (Demonstration) చూపించారు. జిల్లా వ్యవసాయ అధికారి కే.అనురాధ మాట్లాడుతూ డ్రోన్ స్ప్రే ద్వారా ఒక ఎకరం పంటను కేవలం 10 నిమిషాలలో 10 లీటర్ల నీటితో స్ప్రే చేయవచ్చునని,సమయం ఆదా తో పాటు, కులీల సమస్య తీరునని, ఎరువులు పురుగుమందులు, సమానంగా స్ప్రే చేయబడునని, రైతులు ప్రత్తి, మొక్కజొన్న పంటల కు నానో యూరియా,నానో డీఏపీ లను వివిధ పంటలలో పంట 20 రోజుల దశ, నుండి పూతకు ముందుగా స్ప్రే చేయడం ద్వారా మంచి దిగుబడులు పొందవచ్చని తెలిపారు. ఎకరాకు డ్రోన్ స్ప్రే ఖర్చు ధర 400 రూపాయలు, ఆసక్తి గల రైతులు సంబధిత ఏఈవో లేదా మండల వ్యసాయాధికారి నీ సంప్రదించవచ్చునని, ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట, ఏడిఏ కె.దామోదర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఏ.నాగరాజు, మండలం లోని ఏఈఓ లు గ్రోమోర్ ప్రతినిధి సజ్జన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఉచిత పశు వైద్య చికిత్స శిబిరం



**ప్రజాపక్షం/నెక్కొండ :** వరంగల్ జిల్లా నెక్కొండ ఎన్ఎస్ఎస్ ద్వారా ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు గుండ్రపల్లిలో మామనూర్, వరంగల్ లోని పశు వైద్య కళాశాల అధ్యాపకులు, విద్యార్థులచే, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) కార్యక్రమంలో భాగంగా పశు సంవర్ధక శాఖ వరంగల్, స్కై ఈసీ కంపెనీ, కారస్ కంపెనీ, కోరీస్ కంపెనీ సహకారంతో నెక్కొండ మండలంలో గుండ్రపల్లిలో ఒక రోజు పశు వైద్య చికిత్స శిబిరం నిర్వహించారు. శిబిరంలో పెద్ద సంఖ్యలో పశుపాలకులు పాల్గొన్నారు. సుమారు 75 గేదెలు, ఆవులు, 150 మేకలు, గొర్రెల, 5 కుక్కలకు నట్టల మందులు వేయడం జరిగింది. ఆవులు, గేదెలలో గర్భ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఇతర సమస్యలకు, పాల దిగుబడి పెంపొందుటకు కావలసిన మందులతో పాటు అధిక పాల దిగుబడికి రైతులు తీసుకోవలసిన సూచనలు ఇవ్వడం జరిగింది. 243 పశువులకు వైంద్య చేయబడినది. పశువుల జనన సంబంధిత సమస్యలు, అనిస్ట్రస్, రిపీట్ బ్రీడింగ్, గాయాలు, సంక్రమణ సంబంధిత వ్యాధులకు చికిత్సలందించడంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కళాశాల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులకు మాజీ ఎంపి పరామర్శ

**ప్రజాపక్షం /ఎల్కతుర్తి :** ఎల్కతుర్తి మండలం జిల్లుగల గ్రామానికి చెందిన పెద్ది శ్రీనివాస్ రెడ్డి , తిరుపతి రెడ్డి, దేవాల్ రెడ్డి తల్లి సౌందర్య ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి లక్ష్మీకాంతరావు, మాజీ శాసన సభ్యులు వొడితల సతీష్ కుమార్, రాష్ట్ర నాయకులు ఇంద్రనీల్ బాబు, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్, మాజీ వైస్ ఎంపీపీ తంగేడ నగేష్, గ్రామ శాఖ అధ్యక్షులు రావుల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆదేశాల మేరకు మొక్కలు నాటిన చైర్మన్



ప్రజాపక్షం/గజ్వేల్:వన మహోత్సవంలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు బుధవారం ప్రసిద్ధ నాచగిరి క్షేత్రం వద్ద ఆలయ పాలకమండలి చైర్మన్ రవీందర్ గుప్త, ధర్మకర్తలు మొక్కలు నాటారు. మొదటగా పాలక మండలి సభ్యులు శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో దేవాదాయశాఖ సహాయ కమిషనర్ విజయ రామారావు, పాలక మండలి సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/గజ్వేల్:ఉమ్మడి మెదక్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ములుగులో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఆయన జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జిల్లా హరితసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మొక్కలు నాటారు. జిల్లా హరితసేన అధ్యక్షులు రాజారావు డిసిసిబి డైరెక్టర్ అంజిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# పాపన్నపేటలో ఎబివిపి ఆవిర్భావ దినోత్సవం

ప్రజాపక్షం/పాపన్నపేట:విద్యకి అండ విద్యార్థికి అండదండ దేశ పున్న నిర్మాణమే తమ ఎజెండా అని ఎబివిపిమండల నాయకులు. వికాస్, నితిన్ ప్రవీణ్ ,విగ్నేష్ అన్నారు. బుధవారం ఎబివిపి77వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పాపన్నపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల అధ్యాపకులతో కలిసి మొక్కలు నాటారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలపై నిరంతరంగా పోరాడే ఏకైక ఆర్గనైజేషన్ ఎబివిపిఅన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నర్సింలు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/మంగపేట:మంగపేట మండలంలోని సంఘంపల్లి (రామచంద్రునిపేట) గ్రామానికి చెందిన పిల్లలమర్రి సత్యం ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ పరిస్థితి నిరుపేదరికం ఉందని తెలుసుకున్న ప్రజాసేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గుడివాడ శ్రీహరి 2000 రూపాయలు ఆర్థిక సహాయం ట్రస్ట్ ముఖ్య సలహాదారులు జై భీమ్ రామ్మోహన్ చే అందచేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కనుకుంట్ల నాగరాజు, పిల్లలమర్రి వీరయ్య పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి జన్‌దన్ యోజన అకౌంట్లు విరివిగా తెరవాలి

అదనపు కలెక్టర్ చంద్రశేఖర్




ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రధాన మంత్రి జన్ ధన్,యోజన అకౌంట్లు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన అటల్ పెన్షన్ యోజన ప్రధానమంత్రి భీమా సురక్ష యోజన పథకాలపై స్పృతస్థాయి ప్రచారాలు నిర్వహించాలని ఈ పథకాలలో ఎక్కువ సంఖ్యలో ప్రజలు చేరేలాగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లా బ్యాంకర్స్ కో ఆర్డినేషన్ కమిటీ సమావేశంలో సూచించారు. అదనపు కలెక్టర్ అధ్యక్షతన డిసిసి సమావేశం సంగారెడ్డి కలెక్టరేట్లో జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంత ప్రజలకు కేంద్ర ప్రభుత్వం వారి సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన అకౌంట్లు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన అటల్ పెన్షన్ యోజన ప్రధాన మంత్రి భీమా సురక్ష యోజన పథకాలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని ఇందుకోసం జిల్లాలోని అన్ని పంచాయతీలు కవర్ చేసే విధంగా బ్యాంకర్స్ కు కేటాయించారు. మూడు నెలల కాలంలో ఈ ప్రభుత్వ పథకాలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి అత్యధిక సంఖ్యలో ఈ పథకాలలో ప్రజలు చేరేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎల్డీఎం నర్సింగ రావు, మాట్లాడుతూ జిల్లాలో మూడు నెలల పాటు 547 గ్రామ పంచాయతీలు కవరయ్యే ఆయా ప్రాంత సర్వీస్ బ్యాంకులకు కేటాయించి అత్యధిక సంఖ్యలో జీరో బ్యాలెన్స్ అకౌంట్లు తెరిచే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా ఈడి ఎస్సీ కార్పొరేషన్ రామచారి జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, పిడి మెప్మా గీత ఎల్‌డిఎం నర్సింగరావు ,నాబార్డ్ అధికారులు జిల్లాలోని వివిధ బ్యాంకులకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

నీలం మధు ముదిరాజ్



ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి: పటాన్ చెరు నియోజక వర్గ పరిధిలోని పలువురికి సిఎంఆర్ఎఫ్ చెకులను అందజేసారు. ఏడాది కాలంలో వెయ్యి కోట్లకు పైగా నిధులు సిఎంఆర్ఎఫ్ కొరకు వెచ్చించిన ఘనత రేవంత్ అన్న ఆధ్వర్యంలోని కాంగ్రెస్ సర్కారిది . పేదలకు సీఎం సహాయనిధి ఆపత్కాలంలో అండగా నిలిచి అదుకుంటుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మంగళవారం చిట్కుల్ ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన నలుగురు లబ్దిదారులు గుమ్మడిదల మున్సిపాలిటీ మండలం కానుకుంట ఎల్లబోయిన రాములు (రూ. 1,04,000/) అన్నారం చింతగడ్డ సువర్ణ (55,000)ముంబాపూర్ కంజర్ల శ్రీనివాస్( 50,000)పటాన్ చెరు మండలం ,రుద్రారం పి శమంతా 1,09,000లు మొత్తం 3,28,000/ విలువ గల సీఎం రిలీఫ్ పండ్ సిఎం రిలీఫ్ పండ్ చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్ద పీట వేస్తు వెయ్యి కోట్ల కు పైగా నిధులను సిఎంఆర్ఎఫ్ కొరకు వెచ్చించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షురాలు మంగ

ప్రజాపక్షం /హత్నూర:కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కనీస వేతనం 26వేలకు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షురాలు మంగ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సార్వత్రిక సమ్మె లో భాగంగా బుదవారం నాడు సిఐటీయు చేపట్టిన ఆందోళనలో భాగంగా మొదట దౌల్తాబాద్ బస్టాండ్ నుండి తెలంగాణ చౌరస్తా తల్లి చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కోడ్స్ రద్దు చేసి కనీస వేతనం 26 వేలకు పెంచాలని అదే విధంగా కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆమె కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని 12 గంటల పని భారాన్ని తగ్గించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విదానాలకు నిరసనగా సీఐటియు పెద్ద ఎత్తున రాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు నాయకులు శేఖర్, ఆశ వర్కర్, ప్రశాంతి ప్రసన్న లక్ష్మి , నరసమ్మ, అంగన్ వాడి టీచర్ విజయ,పద్మ కవిత సంగమేశ్వరీ అనసూయ ఆయాలు, గ్రామ పంచాయతీ కార్మికులు లోటస్ చాక్లేట్ కంపెనీ కార్మికులు పాల్గొన్నారు.

# దుర్గంధం నివారణకు చర్యలు తీసుకోవాలని వినతి

పట్టణ అధ్యక్షుడు దోమల విజయ్ కుమార్



ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి:భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు దోమల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ కు వినతి పత్రం అందజేశారు. సంగారెడ్డి పట్టణంలోని వైకుంఠపురం దగ్గరలో గల స్మశాన వాటికి వద్ద చెత్త చెదారం వేయడం వల్ల దుర్గంధం వాసన వెదజల్లుతుంది. స్మశాన వాటికలో నీటి వసతి లేక ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే మరమ్మతులు చేసి ఉపయోగానకు తీసుకురావాలని పిచ్చి మొక్కలను తొలగించి స్మశాన వాటికలోని స్నానాల గదులను ఉపయోగంలో వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమీషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు మందుల నాగరాజ్, కొనిని వాసు నాయికోటి రమేష్, శివంగుల నాగరాజ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ కాంగ్రెస్‌తోనే సాధ్యం



ప్రజాపక్షం/రేగోడ్:కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతులకు ఏక కాలంలో రుణమాఫీ జ రిగిందని మాజీపిఎసిఎస్ చైర్మన్ శ్యామ్ రావు తెలిపారు గ్రామపంచాయతీ వద్ద 2 లక్షల వరకు రుణమాఫీ జరిగిన రైతుల జాబితాలను ఆవిష్కరించి ఏవిష్కరించి ఏ ర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇఇఒ భూలక్ష్మి పంచాయతీకార్యదర్శి , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మంచితనానికి మారు పేరు మంత్రి సీతక్క

ప్రజాపక్షం/మంగపేట:మంచితనానికి మారు పేరు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క అని ఆమె సేవలు వెలకట్టలేనివని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి సీతక్క జన్మదిన వేడుకలను వికాస్ అగ్రి ఫౌండేషన్ మరియు వివేక ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో అకినేపల్లి మల్లారం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాసిరెడ్డి సాంబశివరెడ్డి మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధి సంక్షేమం తన రెండు కళ్ళుగా భావించి ములుగు జిల్లా ప్రజలను తన కుటుంబ సభ్యులతో సమానంగా ఆదరిస్తున్న అడవి బిడ్డ సీతక్క అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. సీతక్క పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సాంబశివరెడ్డి తెలిపారు బుధవారం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు పెన్సిల్లు పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు ఇదే పాఠశాలలో గత జూన్ నెల ఇరవై ఏడు వ తేదీన రూ.మూడు లక్షల విలువైన మినరల్ వాటర్ ఆర్ఓ ప్లాంట్ ను మంత్రి సీతక్క ప్రారంభం చేసిన విషయాన్ని విద్యార్థులకు గుర్తు చేశారు విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, దేశ సేవలో భాగస్వాములు కావాలని సాంబశివరెడ్డి ఆకాంక్షించారు పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని సాంబశివరెడ్డి తెలిపారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు తినిపించారు వికాస్ అగ్రి ఫౌండేషన్ కార్యాలయ ప్రాంగణంలో సీతక్క జన్మదినం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోడెబోయిన నరసింహారావు, ఉపాధ్యాయులు రామ్ సింగ్, దుర్గాప్రసాద్, ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయుని, సరోజ విద్యార్థిని విద్యార్థులు వికాస్ అగ్రి ఫౌండేషన్ సిబ్బంది జడ్డి పూర్ణ ప్రసాద్, చెట్టిపల్లి తిరుపతిరావు, కబ్బాక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/రామాయంపేట:జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు బుదవారం రామాయంపేట పట్టణంలో బుదవారం ఘనంగా జరిగాయి. ఎబివిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి జెండావిష్కరణ చేశారు. ఈసందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకులు బండారి ప్రశాంత్ మాట్లాడుతూ కేవలం 5మందితో మొదలై జాతీయ వాద బావాలతో విద్యార్థుల సమస్యలపైన నిరంతరం పోరాటం చేస్తూ ఈరోజు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఆవిర్భవించిన అఖిల బారతీయ విద్యార్థి పరిషత్ 77వ ఆవిర్భావ వేడుకలు జరుపుకోవడం సంతోషకరం అన్నారు. నగర సంయుక్త కార్యదర్శి అర్జున్ అయోధ్య, ఎస్ఎఫ్డి కన్వీనర్ దీక్షిత్, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె గ్రామీణ బంద్

ప్రజాపక్షం/రామాయంపేట: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె గ్రామీణ బంద్ విజయవంతమైందని తెలంగాణ బీడి వర్కర్స్ యూనియన్ సహాయ కార్యదర్శి అయ్యవారు లక్ష్మణ్ తెలిపారు. బుదవారం సమ్మెలో బాగంగా మండలంలోని ఉత్తమ్‌బీడి కంపెనీ కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. ఈసందర్భంగా అయ్యవారు లక్ష్మణ్ మాట్లాడుతూ బీడి కార్మికులకు 9వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 4లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. 44వ కార్మిక చట్టాన్ని రద్దు చేయాలని, 282 జీవోను తొలగించాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు రామాయంపేట చౌరస్తాలో ఎఐటియుసి, సిఐటియు అధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

# బిజెపిలో చేరిన గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్

ప్రజాపక్షం/గజ్వేల్:గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ బుధవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. ఈ మేరకు రాష్ట్ర పార్టీ బాధ్యులు రామచంద్రరావు ఆయనకు పార్టీ కండువా కప్పి బిజెపిలోకి స్వాగతించారు. అలాగే మాజీ కౌన్సిలర్లు సుభాష్ చంద్రబోస్, గజ్వేల్ నర్సింలు, రామచంద్రచారి లతోపాటు సుమారు వందమంది ఆయా పార్టీల కార్యకర్తలు బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, జిల్లా పార్టీ అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, అధికార ప్రతినిధి నందన్ గౌడ్, గజ్వేల్ ఎఎంసి మాజీ చైర్మన్ రాంరెడ్డి, మాజీ జెడ్పిటిసి సింగం సత్తయ్య, గజ్వేల్ పట్టణ పార్టీ అధ్యక్షులు మనోహర్ యాదవ్, నాయకులు లక్ష్మణ్, సురేష్, సందీప్, అరవింద్, వేణు, అనూప్ తదితరులు పాల్గొన్నారు.

# అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:బీఆర్ఎస్ అగ్ర నేతలైన మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్,హరీష్ రావులపై అసభ్య పదజాలంతో దూషించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి,బీఆర్ ఎస్ నేతలతో కలిసి మెదక్ జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస్ రావుకు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గౌరవమైన ఎమ్మెల్యే పదవిలో ఉండి మాట్లాడుతున్న తీరు సరైంది కాదన్నారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రుల పై చేసిన వ్యాఖ్యల పై చర్యలు తీసుకోవాలని కోరారు. మా నేతల పై అవమానించిన వ్యాఖ్యలు చేసి బీఆర్ఎస్ కార్యకర్తలను బెదిరిస్తున్నారని, ఇలాంటి బెదిరింపులకు భయపడమన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి ఇటీవల వందలాది మంది రావడాన్ని జీర్ణించుకోలేక ఇలాంటి బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. న్యూస్ ఛానల్ లో మాట్లాడింది ప్రతి ఒక్కరు చూశారని, మా నేతల పై అనుచిత వాక్యాలు చేసి నియోజకవర్గం ప్రజలకు ఎలాంటి సందేశం పంపిస్తున్నారని ప్రశ్నించారు. అధికారంలో ఉన్న ధీమాతో పోలీస్ కేసులు పెడతామని బెదిరిస్తే భయపడమని, ముందుగా అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే పై కేసు పెట్టాలని డిమాండ్ చేశారు.ఆమె వెంట రామాయంపేట పిఏసిఎస్ చైర్మన్ బాదే చంద్రం, మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్,మాజీ కమిటీ చైర్మన్ ,న్యాయవాది జీవన్ రావు,మున్సిపల్ మాజీ కౌన్సిలర్లుతదితరులు ఉన్నారు.



## ఫార్మర్స్ రిజిస్ట్రీ తప్పని సరిగా చేసుకోవాలి

ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట మండలంలోని అన్ని గ్రామాల ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. రైతు కు 12 అంకెల సంఖ్య ను ప్రభుత్వం కేటాయిస్తుంది. ఈ సంఖ్య ను అన్ని ప్రభుత్వ పథకాలకు అనుసంధానం చేస్తారు. ఇప్పటి వరకు 6000 మంది రైతులు చేసుకున్నారు. మిగిలిన 5214 మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఆధార్ కార్డు తీసుకొని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి విశిష్ట సంఖ్యను పొందాలి. ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో నిజాంపేట్ మండలం జిల్లాలోనే మొదటి స్థానంలో ఉన్నది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు శ్రీలత, మౌనిక, రమ్య, రైతులు పాల్గొన్నారు.

## నార్కటిక్స్ డాగ్స్‌తో తనిఖీలు చేస్తున్న పోలీసు సిబ్బంది

ప్రజాపక్షం/కొహెడ:గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం అని కొహెడ ఎస్ఐ అభిలాష్ అన్నారు.బుధవారం గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణ గురించి కొహెడ మండల కేంద్రంలో, పరిసర ప్రాంతాలలో నార్కటిక్స్ డాగ్స్ అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ అభిలాష్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ మేడం ఆదేశానుసారం కొహెడ మండల కేంద్రంలో కిరాణా షాపులలో టీకొట్లలో పాన్ డబ్బాలు, తదితర అనుమానాస్పద ప్రదేశాలలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్‌తో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు.మత్తు పదార్థాలు, గంజాయి ఎవరైనా కలిగి ఉన్న, అమ్మిన వారి పై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు.మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్న, అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో ఇతర షాపులలో అమ్మిన వెంటనే 100 లేదా తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్, 1908 లకు సమాచారం అందించాలని సూచించారు కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్ సిబ్బంది, కొహెడ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొండపోచమ్మ ఆలయం హుండీ లెక్కింపు

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: మండలంలోని శ్రీ కొండపోచమ్మ దేవాలయం హుండీని బుధవారం దేవాదాయ శాఖ సిద్దిపేట డివిజన్ పరిశీలకులు విజయ లక్ష్మి ఆధ్వర్యంలో లెక్కించారు. అమ్మవారికి భక్తులు కానుకల రూపొంగా చెల్లించుకున్న బంగారం, వెండితో పాటు హుండీని లెక్కించగా రూ. 9,78,872లు ఆదాయం రాగా, బంగారం 0.57.8 గ్రాములు, వెండి 2 కిలోల 905 గ్రాములు వచ్చింది. హుండీ ద్వారా వచ్చిన డబ్బులను అమ్మవారి బ్యాంకు ఖాతలో జమచేయనున్నట్లు ఇఒ తెలిపారు.

# ఉచితంగా అరుదైన అయోటిక్ శస్త్ర చికిత్స

### 10 గంటల పాటు శ్రమించిన ఆసుపత్రి వైద్యులు



ప్రజాపక్షం/గజ్వేల్:సిద్దిపేట జిల్లా లక్ష్మక్కపల్లి ఆర్వీఎం ఆసుపత్రి, మెడికల్ కళాశాలలో బుధవారం నిష్ణాతులైన వైద్య బృందం నిర్వహించిన అరుదైన అయోటిక్ శస్త్ర చికిత్స విజయవంతమైంది. మహబూబాద్ జిల్లా, కొత్తగూడ మండలం, పోగులపల్లి గ్రామానికి చెందిన బోనగిరి యాకయ్య (52) దీర్ఘకాలంగా చిన్న పేగు, కిడ్నీలు, రెండు కాళ్లకు గుండె నుండి వచ్చే రక్తనాళాలు బిగుసుకొని రక్తప్రసరణ నిలిచిపోయింది. ఈ క్రమంలో రోగి యాకయ్య వివిధ ప్రాంతాలలోని ప్రముఖ ఆసుపత్రులు, వైద్యులను సంప్రదించినప్పటికీ ఫలితం లేకపోగా, చివరకు ఆర్వీఎం ఆసుపత్రి వైద్యులను ఆశ్రయించాడు. దీంతో వైద్యులు వివిధ రకాల పరీక్షలు నిర్వహించగా, ఆసుపత్రి యాజమాన్యం అధునాతన వైద్యాన్ని అందించింది. ఈ క్రమంలో ఆసుపత్రి వైద్యులు10 గంటల పాటు శ్రమించి అరుదైన అయోటిక్ శస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తి చేశారు. ఈ శస్త్ర చికిత్సలో ప్రముఖ వైద్యులు డాక్టర్ విశ్వనాథ్, డాక్టర్ భరద్వాజ్, డాక్టర్ లక్ష్మి, డాక్టర్ విజయ్ మోహన్, డాక్టర్ కిషోర్‌ల బృందం పాల్గొనగా, వారి కృషితో రోగి యాకయ్య ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు. అనుభవజ్ఞులైన పలువురు వైద్య నిపుణులు ఈ శస్త చికిత్సలో పాల్గొన్నట్లు ఆర్వీయం ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ గోపికృష్ణ, సీఈవో దేవరకొండ శ్రీనివాసరావు పేర్కొన్నారు. మానవతా దృక్పథంతో రోగికి ఎలాంటి ఖర్చు లేకుండా, నయా పైసా తీసుకోకుండా ఉచితంగా ఆపరేషన్ నిర్వహించినట్లు స్పష్టం చేశారు.

# నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేసే వరకు పోరాటం

### ఎఐటియుసి జిల్లా కౌన్సిల్ సభ్యుడు శివలింగ కృష్ణ



ప్రజాపక్షం/గజ్వేల్:కార్మికులకు నష్టం చేస్తూ పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం చేకూర్చే నాలుగు లేబర్ కోడ్ లు కేంద్రం రద్దు చేసే వరకు పోరాటం ఆగదని ఎఐటియుసి జిల్లా కౌన్సిల్ సభ్యులు శివలింగ కృష్ణ పేర్కొన్నారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం గజ్వేల్ లో కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతనంగా నాలుగు లేబర్ కోడ్ లు కార్మికులపై రుద్దడం సిగ్గుచేటని నిలదీశారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రైవేటీకరణను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే పరిశ్రమల యాజమాన్యాలు కార్మికులకు వివిధ రకాల సదుపాయాలు కల్పించకపోవడం, కనీస వేతన చట్టాన్ని అమలు చేయక పోతుండడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, కొత్తగా వచ్చిన చట్టాలతో వారి పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని దేశవ్యాప్తంగా కార్మికులు సంఘటితమై కొత్త చట్టాలను రద్దు చేసే వరకు ఆందోళనలు తీవ్రతరం చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. కార్మికులకు అండగా సిపిఐ,ఎఐటియుసి అండగా ఉండి పోరాటం చేస్తుంద ని వివరించారు. ఈ కార్యక్రమంలో నేతలు తదితరులు పాల్గొన్నారు.

# శాకంబరి మాతగా..దర్శనమిచ్చిన శ్రీ విద్యాదరి మాత



ప్రజాపక్షం/గజ్వేల్:ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో మూలా నక్షత్ర విశేష పూజలు వైభవంగా జరగగా, శాకంబరి అవతారంలో శ్రీ విద్యాధరి అమ్మవారు భక్తులకు దివ్యదర్శనం కల్పించారు. బుధవారం తెల్లవారు జామున వేద పండితుల మంత్రోశ్ఛరణల మధ్య ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి అంకురార్పణ చేయగా, అనంతరం అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు, శాఖంబరి మాతగా అలంకరణ, లక్ష పుష్పార్చన, చండీ హోమం తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అయితే పురాతన కాలంలో రాక్షసుల అకృత్యాలకు క్షామం, కరువు, కాటకాదులు తీవ్రరూపం దాల్చగా, వాటి నుండి దేవతలు, ప్రజలను రక్షించడానికి సకల కళా స్వరూపిణి అమ్మవారు శాఖాంబరి మాతగా అవతారం ఎత్తినట్లు స్పష్టం చేశారు. తద్వారా అమ్మవారు పండ్లు, ఫలాలు, ఆహారం అందించి ఆకలితీర్చినట్లు తెలిపారు. అయితే ఈ పర్వదిన సందర్భంగా శక్తిపీఠాలతోపాటు ప్రధాన ఆలయాల్లో ఉత్సవాలు నిర్వహిస్తారని చెప్పారు. ముఖ్యంగా శాఖంబరి అవతారం దుర్గాదేవి ప్రతిరూపంగా పురాణాలు బోధిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి యేటా శ్రీ విద్యాధరి క్షేత్రంలో మూల నక్షత్ర మహోత్సవం సందర్భంగా శాఖంబరి ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు.

## వంటిమామిడి వద్ద రోడ్డుపై కూరగాయలు విక్రయిస్తే చర్యలు

### సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్

ప్రజాపక్షం/గజ్వేల్:ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా వంటిమామిడి రాజీవ్ రహదారిపై క్రయవిక్రయాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ హెచ్చరించారు. బుధవారం వ్యాపారులు, రైతులు, వివిధ వాహన యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ రహదారిపై క్రయవిక్రయాలు జరుపుతుండడంతో తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నట్లు స్పష్టం చేశారు. వ్యాపారులు, రైతులు మార్కెట్ యార్డులోనే అమ్మకాలు, కొనుగోలు చేయాలని అందుకు భిన్నంగా ట్రాఫిక్ సమస్యలు సృష్టిస్తే ఊరుకోమని తెలిపారు. అయితే రోడ్డును జామ్ చేస్తుండడంతో ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని తమ సిబ్బంది ఇప్పటికే పలుమార్లు హెచ్చరించినప్పటికీ ఫలితం కనిపించడం లేదని, పరిస్థితిలో మార్పు రానిపక్షంలో కేసులు నమోదు చేస్తామని వివరించారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు

ప్రజాపక్షం/పాపన్నపేట:దేశంలో కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలని,పెంచిన పని భారం తగ్గించాలని సీఐటీయు మండల కార్యదర్శి అనురాధ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన పాపన్నపేటలో సీఐటీయు అధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు, ఆశవర్కర్లు పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ఆశ వర్కర్లకు 26 వేల వేతనం, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాదమ్మ, స్వరూప, భవాని,సాయమ్మ,పరమేశ్వరి, సావిత్రి, సబిత, కేశమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఎంపిడిఒ

ప్రజాపక్షం/శివ్వంపేట : శివ్వంపేట మండల ఎంపిడిఒగా బాధ్యతలు నిర్వహించిన ఎంపిడిఒనాగేశ్వర్ బదిలీపై కామారెడ్డి జిల్లాకు వెళ్లారు. దీంతో గురువారం ఎంపిఒగా విధులు నిర్వహిస్తున్న తిరుపతిరెడ్డి ఇంచార్జ్ ఎంపిడిఒగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కార్యాలయ అధికారులు ఉన్నారు.

## రూ. 40వేలతో బోర్‌మోటర్ అందజేసిన పిఎసిఎస్ చైర్మన్

ప్రజాపక్షం/శివ్వంపేట : శివ్వంపేట మండలం కొంతాన్‌పల్లి గ్రామంలో గంగపుత్ర కాలనీ సభ్యులు నీటి సమస్య ఉందని చెప్పడంతో అదే గ్రామానికి చెందిన పిఎసిఎస్ చైర్మన్ వెంకటరాంరెడ్డి రూ. 40వేల సొంత ఖర్చులతో సింగల్‌ఫేస్ మోటర్‌ను అందించి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు పిఎసిఎస్‌చైర్మన్ వెంకటరాంరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల నరేష్, పెంటం ముత్యాలు, పెద్దిపల్లి రాములు, పెంటం సత్తి, జోగులగౌడ్, పెద్దిపల్లి అంజ్య, రాయెల్లి సత్యనారాయణ,గ్రామపెద్దలు,సివిఆర్ యూత్ సభ్యులు ఉన్నారు.

## దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె గ్రామీణ బంద్

ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట మండల కేంద్రంలో దేశభక్తి సార్వత్రిక సమ్మె ఉద్దేశించి ఏఐటియుసి అనుబంధంగా ఉన్న తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిజాంపేట మండల కేంద్రం లో బీడీ కంపెనీలు దేశాయ్, లంగర్ బీడీ, చరుభాయ్, శివాజీ, సాయిబాబా,ఉత్తమ్ బీడీ, గోర్ బీడీ, కంపెనీ అదేవిదంగా టెలిఫోన్ బీడీ కార్మికులు బీడీ పరిశ్రమ లో పని చేస్తున్న కార్మికులు సమ్మె లో పాల్గొనడం జరిగింది. మండల కేంద్రం లో ఏఐటియూసి, సిఐటియూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ యూనియన్ సహాయ కార్యదర్శి అయ్యవారు లక్ష్మన్, బీడీ కార్మికులను ఉద్దేశిస్తూ మాట్లాడం జరిగింది,మాట్లాడుతూ బీడీ కార్మికులకు 9000 పీన్షను ఇవ్వాలని కోరారు. 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరారు. 44 కార్మికుల చట్టాన్ని రద్దు చేయాలని, 282 జీవోను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ ఇమ్రాన్ నలం బలగౌడ్, మేకల నాగరాజు, కె.పార్వతి, పారిశుద్ధ బిడి కంపెనీల కార్మికులు తదితులు పాల్గొన్నారు.

# ఈత చెట్లను నాటిన ఎక్సైజ్ శాఖ సిఐ



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** 75వ వన మహోత్సవం సందర్భంగా ధూల్మిట్ట మండల కేంద్రంలో గౌడ సంఘం ఆద్వర్యంలో చేర్యాల ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ వారి ఆద్వర్యంలో సి.ఐ నర్సింహులు వారి సిబ్బందితో పాటుగా గౌడ కులస్తులతో కలసి ఈత చెట్లను నాటారు. గౌడన్నలకు ప్రభుత్వ పథకాల ద్వార అనేక లాభాలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా ప్రొహిబిషన్& ఎక్సైజ్ శాఖ సిఐ. నర్సింహులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ఎస్.ఐ సురేష్, ప్రొహిబిషన్& ఎక్సైజ్ శాఖ సిబ్బంది, ధూల్మిట్ట గ్రామ కార్యదర్శి సిద్దేశ్వర్, ఉపాధి హామి ఫీల్డ్ అసిస్టేంట్ బాలకిషన్, గౌడ సంఘం ధూల్మిట్ట గ్రామ శాఖ అధ్యక్షులు తాల్లపల్లి కనుకయ్య, మండల అధ్యక్షులు కోల సత్తయ్య, ఉపాధ్యక్షులు నాచగోని శ్రీనివాస్, కార్యదర్శి నాచగోని స్వామి, తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా మహిళ శక్తి సంబరాలు



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మండలంలో బుధవారం మహిళ భవనాలలో మహిళ శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు. జగదేవ్పూర్‌లో కళాజాత నిర్వహించి మహిళ సంఘాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాహోయం, మహిళలకు సంబంధించిన పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిసిఎం ప్రకాష్, ఎంపిడిఒ రాంరెడ్డి, ఎపిఎం తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

**ప్రజాపక్షం/హుస్నాబాద్ :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని పొట్లపెల్లి గ్రామ పంచాయితీ పరిదిలో గల దేవేంద్ర నగర్‌కు చెందిన వడ్లూరి లక్ష్మ న్ పశువుల కొట్టంలో పేకాట అడుతున్నరన్న పక్క సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్‌పోర్సు పోలీసులు మరియు హుస్నాబాద్ పోలీసుల సంయుక్త ంగా దాడి నిర్వహించారు. ఈ దాడుల్లో దోంతరవేణి ఐలయ్య, బోర్ర శ్రీనివాస్, చెన్నురి శ్రీనివాస్, కుట్లు రాజయ్య, బసవేణి సాగర్, ఐపాక శ్రీనివాస్, పత్రి మహేందర్, మహ్మద్ షబ్బీర్, వంతడుపుల వెంకటస్వామి, తూర్పటి అనిల్, వడ్లూరి లక్ష్మన్, అనే 11 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి నుండి దాదాపు 44వేల నగదు తోపాటు 9 సెల్ పొన్లు, 9 మోటారు సైకిల్లును స్వాదీనం చేసుకున్నట్లు పోలీసులు తెలపిపారు. వీరంత హుస్నాబాద్ పట్టణానికి చెందిన వారుగా పేర్కోన్నారు. ఈ సందర్భంగా టాస్స పోర్స్ పోలీసులు మాట్లాడుతూ జూదం ,చట్టవ్యతిరేఖ కార్యకలపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

# ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేయకుండా ఉపసంహరించుకోవాలి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోతిరెడ్డి వెంకట్‌రెడ్డి

**ప్రజాపక్షం/బెజ్జంకి:** ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ కార్పోరేట్ రంగానికి కొమ్ము కాస్తున్న కేంద్ర ప్రభుత్వం తక్ష నమే ఉపసంహరించుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంఎకట్ రెడ్డి అన్నారు.కార్మిక సంఘాల దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి నయాబ్ తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారం చేపట్టిన మోదీ ప్రభుత్వం దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ కార్పోరేట్ శక్తులకు పట్టం కడుతున్నారని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయడాన్ని ఆపాలని,కనీస వేతనం 25 వేలు చెల్లించాలని,కాంట్రాక్ పద్దతిలో పని చేస్తున్న ప్రతి ఒక్కరిని పర్మినెంట్ చేయాలని,వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరను చెల్లించాలని,ఉపాధి హామీ కూలీలకు రెండు వందల రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంగెం మధు,దొంతరవేని మహేష్,రొడ్డ చరణ్,లక్ష్మ ణ్ తదితరులు పాల్గొన్నారు.

# మరణ శాసనంగా మారిన పదవీ విరమణ

## టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమేశ్




**ప్రజాపక్షం/తొర్రూరు :** ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట మరణ శాసనంగా మారిందని టిపిటిఎఫ్‌జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేశ్ అన్నారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ తొర్రూరు మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదులో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శిస్తూ సమస్యలను సేకరిస్తూ ఉన్నక్రమంలో ఉపాధ్యాయులను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు రమేశ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం మూడు సంవత్సరాల పదవీ విరమణ వయస్సును పెంచి ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించలేక పోవడం వలన గత ప్రభుత్వాన్ని గద్దె దింపి మరో ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఈ ప్రభుత్వం కూడా పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు రావాల్సిన గ్రాట్యుటీ, కమ్యూటేషన్, లీవ్ ఎన్కాష్మెంట్ జీపీఎఫ్ ఫైనల్ పేమెంట్ టీఎస్‌జీఎల్ఐ ఫైనల్ పేమంట్ చెల్లించక వారిని మనోవేదనకు గురిచేస్తుందన్నారు. ఇటీవల పదవీ విరమణ పందిన ఉద్యోగ ఉపాధ్యాయులు మానసిక వేదనను తట్టుకోలేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోలేక గుండెపోటుతో మరణించిన అనేక సంఘటనలు ఈ రాష్ట్రంలో ఉన్నాయన్నారు. ఇటీవల నెల్లికుదురు మండలంలో పదవీ విరమణ పొందిన సోమిరెడ్డి అనే ఉపాధ్యాయులు తనకు రావాల్సిన రూ.56లక్షలను ప్రభుత్వం చెల్లించకపోవడం వలన వైద్యం చేసుకోవడానికి డబ్బులు లేక తనువు చాలించాడనిఅన్నారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన పెండింగ్ డీఏ, పీఆర్‌సీ ప్రకటన పూర్వ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటు తుంగలో తొక్కి ఉద్యోగ ఉపాధ్యాయులకు నష్టం చేకూరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెడికల్ కిట్స్ పంపిణీ



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా కేంద్రానికి చెందిన పునర్వ ఆర్ట్ గ్యాలరీ ప్రతినిధి సామలేటి మహేశ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మెడికల్ కిట్‌ను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం మెడికల్ కిట్స్‌ను అందించటం అభినందనీయమన్నారు. నిరుపేద ప్రభుత్వ విద్యార్థులకు సహకారం అందించటం శుభపరిణామమన్నారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం దాతలు ముందుకురావాలని సూచించారు. పునర్వ గ్యాలరీ ప్రతినిధి సామలేటి మహేశ్ మాట్లాడుతూ తమ సంస్థ పక్షాన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెడికల్ కిట్స్‌ను అందచేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వ బాలుర న్యూ హైస్కూల్‌లో సైతం అందచేసినట్లు తెలిపారు. పట్టణంలోని ప్రాధాన్యత క్రమంగా అన్ని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెడికల్ కిట్స్‌ను అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతపాఠశాల ఉపాధ్యాయబృందం, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త చట్టాలతో కార్మిక హక్కులను కాలరాస్తుంది

## గూడూరు మండల కేంద్రంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న ఎంసిపియు నాయకులు




**ప్రజాపక్షం/గూడూరు;** కేంద్ర ప్రభుత్వం 139 సంవత్సరాల క్రితం సాధించుకున్న కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ నాయకత్వంలో రద్దు చేస్తూ కొత్త చట్టాలను తీసుకు రావడం కార్మిక హక్కులను కాలరాయడమేనని కార్మిక చట్టాలను రక్షించుకోవడం కోసం ప్రజా ఆందోళన చేపట్టేందుకు దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో పాల్గొనడం జరుగుతుందని ఎంసిపిఐయు నాయకులు తెలిపారు.బుధవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో దేశవ్యాప్త సారత్రిక సమ్మెలో భాగంగా సిఐటియు అంగన్వాడి ఆశ వర్కర్ కార్మికులు ఎంసిపియు సిపిఐ ఎంఎల్‌మాస్ లైన్ ఆధ్వర్యంలో స్థానిక ఆంగడి సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలిని నిర్వహించండం జరిగింది.ఈకార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నల్లచట్టాలను రద్దు చేయాలని నరేంద్ర మోడి డౌన్ డౌన్ అంటూ నివాదాలు చేయడం జరిగింది.కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హేయమైన చర్య అనిఅందుకు కార్మికుల నుండి పెద్ద ఎత్తున నిరసనలు ఎదురవుతాయని హెచ్చారించారు.ఈకార్యక్రమంలో సిఐటియు సమ్మేట రాజమౌళి నలబాల పురేషోత్తం తిరుపతక్క నూకల ఉపేందర్ ఈసం రామయ్య గుండాగాని సత్తయ్య గ్రామసంచాయతీ వర్కుర్లు ఆశ వర్కుర్ల అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు పరీక్షలు నిర్వహిస్తాం: జెసి రోహిత్‌సింగ్

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** గ్రామ పంచాయితి అధికారులకు, సర్వే అధికారులకు పరీక్షలు నిర్వహిస్తామని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. బుదవారం కలెక్టర్ కార్యాలయంలో హైధరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీసీఎల్‌ఏ కమిషనర్ లోకేష్ కుమార్ గ్రామ పంచాయితి అధికారులు, సర్వేయర్స్‌పై అదనపు కలెక్టర్లతో సమీక్షించారు. జిల్లా నుండి అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ పాల్గొని ఈనెల 27న సర్వే అధికారులకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయితి అదికారులకు మళ్లీ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ల్యాండ్ రికార్డ్స్ ఎడి మన్యంకొండ కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నప్పటి నుంచి ఇష్టముతో చదవడం అలవర్చుకోవాలి

**ప్రజాపక్షం/కొండపాక:** చిన్నప్పటి నుంచి ఇష్టముతో చదవడం అలవర్చుకోవాలని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు.మండలంలోని తిప్పారం ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, ముద్దాపూర్ ప్రాథమిక పాఠశాలలను బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపి కార్యక్రమాలను పరిశీలించారు.బేస్ లైన్ పరీక్ష పేపర్లను చూశారు.పాఠశాలలో అమలవుతున్న ఏఐ కార్యక్రమాన్ని పరిశీలించారు.విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి చదవడం ఇష్టంతో చదవడం అలవర్చుకోవాలని పెద్దయిన తర్వాత మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.సెల్ ఫోన్‌లకు టీవీలకు దూరం ఉండాలని, ఎప్పటి పాఠాలను అప్పుడే చదివితే పరీక్షలలో సులభంగా రాయవచ్చన్నారు.మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజ్ బహదూర్, సిహెచ్‌రవి, సిఆర్‌పి , ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# వీడియో కాన్ఫరెన్స్ సిస్టంపై వ్యవసాయ విస్తరణ అధికారులకు అవగాహన

**ప్రజాపక్షం/కొండపాక:** జిల్లాలో పనిచేస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ సిస్టంపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కొండపాక మండలం దుద్దెడ రైతు వేదికలో జిల్లాలోని 48 మంది వ్యవసాయ విస్తరణ శాఖ అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ సిస్టంపై అవగాహన కల్పించారు.రైతులకు వ్యవసాయంలో తీసుకోవాల్సిన మెలకువలు ఎప్పటికప్పుడు అందించేందుకు శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ ద్వారా ముఖాముఖిగా ఇవ్వడం జరుగుతుంది.అలాగే ప్రతి మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం జరుగుతుంది.వీటితోపాటు పలు వ్యవసాయకు సంబంధించిన కార్యక్రమాలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అందజేయనున్నారు.వీటిన్నింటిని ఎలా చేయాలి అనే విషయాలను అధికారులు అవగాహన కల్పించారు.వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ఎలా కనెక్ట్ చేయాలి, యుపిఎస్ ఏ విధంగా వాడాలి అనే పలు టెక్నికల్ అంశాలను వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులతో పాటు టెక్నికల్ అధికారులు కృష్ణ ప్రసాద్, మధు, సిబ్బంది, రైతు వేదిక సెక్షన్ ఏఓ అనిల్ కుమార్, కొండపాక వ్యవసాయ శాఖ అధికారి శివరామకృష్ణ,48 మంది వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# అత్యవసర సమయానికి అవసరమయ్యే అంబులెన్స్ అందజేత

**ప్రజాపక్షం/కొండపాక:** పుట్టిన ఊరుకు ఎంతో కొంత సహకారం అందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సోమిరెడ్డి జనార్ధన్ రెడ్డి సేవలు అభినందనీయమని తహసీల్దార్ శ్యామ్, త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్ అన్నారు.కొండపాక మండలం సిరిసినగండ్ల గ్రామానికి చెందిన సోమిరెడ్డి జనార్ధన్‌రెడ్డి అత్యవసర సమయానికి అవసరమయ్యే అంబులెన్స్‌ను బుధవారం అందజేశారు.10లక్షలు వాహనాన్ని వైద్య పరంగా అత్యవసర సేవలు అందించే విధంగా ఉండేందుకు అందజేశాడు.అంబులెన్స్ నిర్వహణ సైతం ఆయననే భరించనున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా చేసే గుణం ప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు.గ్రామంలో ఎవరికి అవసరం వచ్చిన అంబులెన్స్ ఉపయోగపడేలా గ్రామపంచాయతీకి అప్పగించడం గొప్ప విషయం అన్నారు.ఇంతకు ముందు జనార్ధన్‌రెడ్డి గ్రామ ఆహ్వాన తోరణాన్ని నిర్మింప చేశారు.ఈ కార్యక్రమంలో కొండపాక పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ శ్రీధర్ మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి సోమిరెడ్డి, గణపతిరెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న కొండూరు గ్రామస్థులు

**ప్రజాపక్షం/రాయపర్తి:** వరంగల్ జిల్లాలో మానవ త్వం వెల్లు విరిసింది. మనిషి మరణానికి మరణానికి కులమతాలు ఏంటని మానవతా దృక్పథంతో గ్రామస్థు లు ఏకమై ఎవరు లేని బుడిగ జంగాల కులస్థునికి కలి సి కట్టుగా అంత్యక్రియలు నిర్వహించిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని కొం దూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు ఎదురుగా కొ న్ని సంవత్సరాలుగా తన తంబురాతో ఊరిని మేలుకొలిపే బుడిగ జంగాలకు చెందిన వ్యక్తి అకాల మరణం చెందడం జరిగింది. అతనికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉండగా రోజు బిక్షం అడుక్కుంటే కానీ కడుపు నిండని వారి పరిస్థితిని చూసి గ్రామస్థులు చలించిపోయి దాదాపు రూ.35వేలు జమచేసి అతని అంత్యక్రియలను ఘనంగా నిర్వహించడం జరిగింది

# సమాధులను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

బాధితురాలు డిమాండ్

**ప్రజాపక్షం/నర్సాపూర్:**తమ పొలంలో ఉన్న సమాధులను ధ్వంసం చేయడమే కాకుండా తమకు సంబంధించిన ఐదు గుంటల భూమిని ఓ వ్యక్తి కబ్జా చేశారని బాధితురాలు పోచమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆమె గోడును విలేకరుల ముందు చెప్పుకున్నారు. నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎరుకల యాదయ్య అనే వ్యక్తి గ్రామ సమీపంలో ఉన్న తమ పొలంలోని తమ కుటుంబానికి సంబంధించిన వారి సమాధులను ధ్వంసం చేసి తమకు సంబంధించిన 5 గుంటల భూమిని కబ్జా చేశాడని బాధితురాలు పోచమ్మ తెలిపారు. ఈ విషయమై అతడిని అడిగితే మగదిక్కు లేని తనపై ఇష్టం వచ్చినట్లుగా ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని దుర్భాషలాడాడని ఆమె అన్నారు. అధికారులు కలుగజేసుకొని తమ పొలంలో ఉన్న సమాధులను ధ్వంసం చేసి, తన పొలాన్ని కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులకు, గ్రామ పెద్దలకు మొరపెట్టుకున్నారు. అదే విధంగా చెరువు నుంచి పంట పొలాలకు వెళ్లే కాలువను సైతం డోజర్ సహాయంతో పూడ్చివేసి ఎరుకల యాదయ్య చెరువు నుంచి వెళ్లే పంట కాలువను కబ్జా చేశాడని గ్రామానికి చెందిన పలువురు ఆరోపించారు. ఇరిగేషన్ అధికారులు స్పందించి చెరువు నుంచి పంట పొలాలకు వెళ్లే కాలువలు పూడ్చివేసి కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

# రాష్ట్రస్థాయి జూనియర్స్ బాస్కెట్‌బాల్ ఎంపిక

**ప్రజాపక్షం/మహబూబాబాద్:**రాష్ట్ర స్థాయి జూనియర్స్ బాస్కెట్‌బాల్ పోటీలకు కురవి మండలం గుండ్రాతిమడుగు జెడ్‌పిహెచ్‌ఎస్ బాలికలు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం జానయ్య, ఫిజికల్ డైరెక్టర్ పిల్లి కమల్‌కిషోర్ తెలిపారు. పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థినులు కె.కావ్య, ఆర్ ఝాన్సీ ఎంపికైనట్లు వారు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు జూలై 11 నుండి 13వరకూ గద్వాల్ జిల్లాలోని ఉత్తనూర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని వారు తెలిపారు. రాష్ట్ర ఎంపికైన క్రీడాకారులను పాఠశాల పేరెంట్స్ అసోసియేషన్, గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తంచేస్తూ అభినందించారు.

# మినుములు ,జొన్నల మినికిట్లు రైతులకు పంపిణీ

**ప్రజాపక్షం/నర్సాపూర్:**జాతీయ ఆహార మరియు పోషక భద్రత పథకం కింద మినుములు ఇంకా జొన్నల మినికిట్లు రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా పంపిణీ చేయడం జరిగింది. రైతులను పంట మార్పిడి దిశగా ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని కావున రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలైనటువంటి పప్పు దినుసులు మరియు చిరుధాన్యాలు వేసుకొని తక్కువ పెట్టుబడి తో అధిక లాభాలు పొందాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సంధ్యా రాణి కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి దీపిక వ్యవసాయవ్యవసాయ విస్తరణ అధికారి మోహన్ పాలగొన్నారు.

# నానో యూరియాతో అధిక లాభాలు

వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్



**ప్రజాపక్షం/గూడూరు;** నానో యూరియాతో రైతుల అధిక లాభాలు పోందువచ్చని గూడూరు వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ అన్నారు.బుధవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో జరిగిన రైతు అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ యూరియా పేరు చెప్పగానే ఎవరికైన బస్తాల్లో ఉండే తెల్లటి గులకలే గుర్తుకొస్తాయని వర్షానికి తడిస్తే ఇది కరిగిపోవడంతో పాటు 45 కిలోల బరువుండే యూరియాను వస్తాను ఎరువుల దుకాణం నుంచి పోలం వరకు తీసుకెళ్లడంతో వ్యయాసాలతో కూడకున్న వ్యవహారం అని అయితే ఈనానో యూరియాతో అలాంటి ఇబ్బందులు తేకుండా 45కిలోల యూరియాలను అర లీటర్ బాటిల్ లో పట్టేలా చేశారని 500 ఎంఎల్ నానో యూరియా బాటిల్ 40000 పిపిఎంల నైట్రోజన్ ఉంటుంది.అని లిక్విడి యూరియాను నీటిలో కలిపి పిచికారి చేస్తే సరిపోతుందని ఈ యూరియాను పత్తి మొక్కజోన్న తదితర 94 పంటల మీద పిచికారి చేమొచ్చని ఇది అన్ని పంటలకు ఉపమోగపడుతుందని అన్నారు .సురక్షితమైన స్థిరమైన వ్యవసాయానికి ఈ యూరియా ఎంతగానో ఉపయోగపడుతుందని దిగుబడిని ప్రభావితం చేయకుండా యూరియాను ఆదా చేస్తుందని అన్నారు.పర్యావరణ కాలుష్యం సమస్య నుండి వియుక్తి అంటే నేల గాలి మరియు నీటి నాణ్యతను మెరుగుపరచడంతో పాటు ఎరువుల వినిమోగ సాయంత్రం పిచికారి చేయాలని బలమైన సూర్యకాంతి బలమైన గాలి మరియు భారీ మంచులో ఉపయూగించవద్దని అన్నారు. ఈకార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలని సిపిఐ, సిపిఎం పార్టీల వామపక్ష నాయకులైన గంగపురం మహేందర్, కావటి యాదగిరి, మైలారం వెంకట్వేర్లు, పొదల నాగరాజు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో దుకాణాలన్నీ బంద్ పాటించి సమ్మెకు మద్దతు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా సిఐటియు ఆఫీస్ నుండి ఇందిరా గాంధీ విగ్రహం, అక్కడి నుండి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బాలయ్య, ఎఐటియుసిమండల కార్యదర్శి మల్లేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాపురం మహేందర్, సిఐటియు మండల కన్వీనర్ పొదల నాగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడుయాదగిరి, రైతు సంఘం మండల కార్యదర్శి పుల్లయ్య, రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి,నాయకులుతదితరులుపాల్గొన్నారు.

# శనిగపురం పిఎస్‌లో ఉచితంగా టై,బెల్ట్‌లు పంపిణీ



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:**తెలుగు సమితి ఆఫ్ నేబ్రాస్కా స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటి ఆధ్వర్యంలో కంటెం నవీన్‌కుమార్ సహకారంతోమహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శనిగపురం ప్రాథమిక పాఠశాలలో ఉచితంగా టై,బెల్ట్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మంజుల అధ్యక్షతన వహించి మాట్లాడుతూ స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటి ప్రభుత్వపాఠశాల విద్యార్థులకు సహకారం అందించడం అభినందనీయమనిఅన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన స్ఫూర్తిఎడ్యుకేషనల్ సొసైటి ప్రధానకార్యదర్శి మేకల కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సహకారం అందించేందుకు తమ సంస్థ ముందుంటుందని అన్నారు.ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా మంచిగా తయారై పాఠశాలకు హాజరుకావాలని, మిమ్మల్ని చూసి ప్రైవేటు పాఠశాలలకు వెళ్ళేవారు ప్రభుత్వ పాఠశాలలో చేరాలనిపించేలా ఉండాలని సూచించారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా యూనిఫాంతో పాటు టై,బెల్ట్‌లు ధరించి పాఠశాలకు హాజరై బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శనిగపురం హైస్కూల్ హెచ్‌ఎం శ్రీధర్, స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటి ఇసి మెంబర్ బి.వెకంన్న, ఉపాధ్యాయ బృందం బి.సువరణ, వి.మధు, పి.సునీత, జి.బాలు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గూడూరులో భారిగా అభివృద్ధి పనులు

15 కోట్లతో రోడ్డు 27 కోట్లతో బ్రిడ్జి పనులకు పచ్చజెండా

గూడూరు అభివృద్ధిలో వేం నరేందర్ రెడ్డి బలరాం నాయక్‌ల చొరవ

**ప్రజాపక్షం/గూడూరు;**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రానికి రాష్ట్ర ప్రభూత్వం సిఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి అదేవిధంగా మానుకోట నియోజకవర్గం ఎంపి బలరాం నాయక్ చోరవతో సుమారు రోడ్డు నిర్మాణానికి 15 కోట్లు బ్రిడ్జి పనులకు 27 కోట్లతో పాటు గూడూరు మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు పచ్చజెండా ఊపడం జరిగిందని గూడూరు మండల మాజీ ఎంపిపి నూనవత్ రమేష్ నాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి అన్నారు.బుధవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిన్న కేసముద్రం మండలం కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిన్న కేసముద్రం మండలం కేంద్రంలో సుమారు 450 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం చేయడం జరిగిందని ఆకార్యక్రమానికి గూడూరు మండలం నుండి సుమారు 4000 మంది కార్యకర్తలను తరలించడం జరిగిందని ఆసభదిగ్విజయంగా జరిగిందని అన్నారు. అయితే ఈసందర్భంగా సిఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి చోరవతో ఎంపి బలరాం నాయక్ చెరువుతో గూడూరు మండల కేంద్రానికి బీటి రోడ్డు కోసం 15 కోట్ల రూపాయలను ఇవ్వడం జరుగుతుందని అదేవిధంగా 27 కోట్లతో నూతన బ్రిడ్జి నిర్మాణం సైతం నిర్మించడానికి త్వరలోనే అడుగులు పడతాయని అన్నారు.అదేవిధంగా మనం అడిగిన విధంగా గూడూరు మండల కేంద్రంలో బస్టాండ్ తదితర ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టే విధంగా చూడాలని అడగడం జరిగిందని ఇలా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూనా యకులు అండతో వారి సహకారంతో గూడూరు మండల కేంద్రన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు ఎంతగానో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్లు రద్దు

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నాగరాజు




**ప్రజాపక్షం/నర్సాపూర్:**మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కొడ్లు రద్దు చేయాలనీ 44 రకాల కార్మిక చట్టాలు అమలు చేయాలనీ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నర్సాపూర్ పట్టణంలో బుధవారం భారీ ర్యాలీ, మానవహారం నిర్వహించి వారు మాట్లాడుతూ, స్వాతంత్రం పూర్వమే కార్మికుల హక్కుల కోసం సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం బడా కార్పొరేట్, పెట్టుబడి దారులకు అనుకూలంగా తీసుకొచ్చిన కార్మికులకు తీవ్ర నష్టం చేస్తుందని మండిపడారు. ఒకవైపు పెరుగుతున్న ధరలు, మరొక వైపు కార్మిక వ్యతిరేక ప్రభుత్వ విధానాలతో కార్మికులు సత్తమతం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బేషరతుగా మోడీ బీజేపీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్ లు రద్దు చేసి కార్మిక చట్టాలను అమలు చేయాలనీ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోను, మోడీ ప్రభుత్వానికి తొత్తుగా పనిగంటలు పెంచుతు జీవో నంబర్ 282 తీసుకురావడం దూర్మార్గమని మండిపడారు. కనీస వేతనం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 26,000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున్న ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ నాయకులు నందం, సిఐటియునాయాకులు అన్నపూర్ణ, షకూర్, లింగం, రాములు, లక్ష్మీనారాయణ, నర్సింలు, చంద్రయ్య, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పప్పు ధాన్యాల సాగు పెంచాలి

ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్‌రెడ్డి



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:**రైతలు కంది, పెసర లాంటి పప్పుధాన్యాల సాగును విరివిగా సాగు చేయాలని తద్వారా అధిక లాభాలు పొందవచ్చని ఆత్మ కమిటి చైర్మన్ నల్లు సుదాకర్‌రెడ్డి అన్నారు.కురవి మండల కేంద్రంలో రైతు వేదికలో జాతీయ విత్తన సంస్థ సరఫరా చేసిన ఎల్‌ఆర్‌జి 52 ఫౌండేషన్ కంది విత్తనాల నాలుగు కెజిల బ్యాగ్‌ను ఉచితంగా రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పప్పు ధాన్యాల సాగు రోజురోజుకు పడిపోతోందని తద్వారా ప్రజలకు అవసరమైన పప్పు దినుసులు అందక దిగుమతి చేసుకోవాల్సినఅసరం ఏర్పడుతోందని, దీంతో కందిపప్పు ధర కూడా మార్కెట్‌లో పెరుగుతుందని, సామాన్య కుటుంబాలపై దాని ప్రభావం పడుతుందని కాబట్టి ప్రబుత్వం ఫౌండేషన్ సీడ్స్ ఉచితంగా పంపిణీ చేయడం వల్ల రైతుల్లో ఆసక్తి పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి నరసింహ రావు, రైతులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/గూడూరు;**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సీతానగర్ గ్రామపంచాయతీ పరిధిలోని కోమ్ములవంచకు చెందిన చీరాల సోమయ్య ఇల్లు నిన్న రాత్రి కరెంట్ షార్ట్ సర్క్యూట్తో పూర్తిగా దగ్ధమైంది నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుంటుబాన్ని సందర్శించి ఆర్థిక సాయం అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏ కష్టం వచ్చినా అండగా ఉంటుందని సీతానగర్ గ్రామం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాసాడి మల్లేష్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం పాటు వస్త్రాలను నిత్యవసర సరుకులును అందించడం జరిగిందిని అన్నారు.ఈకార్యక్రమంలో నెక్కోండ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మర్ ఎడ్ల నరేష్‌రెడ్డి జిల్లా నాయకులు రమణా రెడ్డి కిషన్ రెడ్డి రామచంద్రరెడ్డి భూక్య మంగీలాల్ సశీలయకాంతం ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.